మానేరు జనత ®

తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

28.2.2026 శనివారం Saturday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 310 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ప్రోత్సాహకులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్


## ప్రధానిని కలిసిన విరోష్ జోడీ



7

# ఢిల్లీ మద్యం కేసులో అభియోగాలే తప్ప
# ఆధారాలేవీ

## కేసును కొట్టివేస్తూ సీబీఐపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు

**ఆధారాలు లేకుండా కేసు నడిపారని మండిపాటు**

**కేజ్రీవాల్, సిసోడియా, కవితలపై కేసు కొట్టివేత**

**కోర్టు తీర్పును సవాల్ చేస్తామని సీబీఐ వెల్లడి**

**మాపై బురద జల్లారంటూ కేజ్రీవాల్ భావోద్వేగం**

**"సత్యమే గెలుస్తుంది" అని మరోసారి రుజువైందని వ్యాఖ్య**



**జనతా న్యూస్, న్యూఢిల్లీ :** ఢిల్లీ మద్యం లిక్కర్ పాలసీ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసింది. ఈ కేసులో దోషులుగా ఉన్న దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ , మాజీ ఉప ముఖ్య మంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత కు భారీ ఊరట లభించింది. మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది. వారందరి పేర్లను డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించింది. సరైన ఆధారాలు లేకుండానే వీరి పేర్లు కేసులో చేర్చారని సీబీఐపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ కేసులో పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని కోర్టు సీబీఐపై మండిపడింది. ఈ విషయంలో సీబీఐ అధికారుల పైనే దర్యాప్తు జరగాలని కోర్టు పేర్కొంది. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా అభియోగాలు మోపిన 23 మందికి ఈ కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు

మిగతా 2 లో

## న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది

కడిగిన ముత్యంలా బయటకు వస్తానని ఆనాడే చెప్పా

కష్టకాలంలో అండగా నిలిచి వారిందరికీ కృతజ్ఞతలు

ఢిల్లీ కోర్టు తీర్పుపై కవిత హర్షం



## బిఆర్ఎస్ ఓటమి స్వయంకృతపరాధమే

లిక్కర్ కేసుతో ఓటమి అన్నది బోగస్

కెటిఆర్ ట్వీట్‌పై మండిపడ్డ కవిత

.. వివరాలు 3లో



## దోమల నివారణ, శానిటేషన్‌పై
# ప్రత్యేక దృష్టి

**కేటాయించిన స్థలంలోనే చెత్త వేసేలా అవగాహన**

**హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీకి ప్రత్యేక చర్యలు**

**అవసరమైతే కిచన్‌లలో సీసీ కెమెరాల ఏర్పాటుతో పరిశీలన**

**మున్సిపల్ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ సూచనలు**

వివరాలు 2 లో..

శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశంచేశారు. మున్సిపల్ అధికారులు మార్క్ చేసిన చోటనే చెత్త వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.



2

## లొంగిన మావోయిస్టులకు అండ

రివార్డులు త్వరగా అందచేస్తాం.. లొంగిన నేతలతో సీఎం రేవంత్ భేటీ



# జీఐ ఆన్ వీల్స్.. టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం

**బస్సులపై జీఐ వారసత్వ ప్రదర్శన**

**జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులు**

**జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్ , మంత్రి పొన్నం**

వివరాలు 3 లో..

దేశంలోనే తొలిసారిగా 'జీఐ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వద్ద తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , టీజీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పాల్గొన్నారు.సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, జీఐ గుర్తింపు పొందిన కళారూపాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన

## కాంగ్రెస్ ఉన్నా.. నడిగడ్డ బీఆర్ఎస్ వెనకే



**పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం**

**ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్‌పైనే**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు.

## విద్యా కమిషన్‌లో విద్యావేత్తలేరీ?



విద్యావేత్తలే లేని కమిటీ నివేదికతో సాధించేదేమిటి

ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

3



ప్రభుత్వ ఉద్యోగులకు

## శుభవార్త

బకాయల కోసం రూ.745 కోట్లు విడుదల

.. వివరాలు 2లో



చిలకూరు పూర్వ ప్రధానార్చకులు సౌందర్ రాజన్

## కన్నుమూత

మృతికి పలువురు ప్రముఖులు సంతాపం

.. వివరాలు 2లో

# ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

## బకాయల కోసం రూ.745 కోట్లు విడుదల

**హైదరాబాద్,ఫిబ్రవరి27 :** తెలంగాణ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పెండింగ్ బకాయిలు రూ.745 కోట్లు విడుదల చేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. విడతల వారీగా బకాయిలు విడుదల చేస్తామని గతంలో ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు తాజాగా బకాయిలు విడుదలయ్యాయి. మరోవైపు గ్రామ పంచాయతీలకు సైతం రూ.389 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిల విషయంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం నాడు ఆయన ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు రూ.745 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేశారు. గతంలో ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపిన తర్వాత పెండింగ్ బిల్లులను విడతల వారీగా క్లియర్ చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన రూ.745 కోట్లతో ఉద్యోగులకు పెద్ద ఊరట లభించినట్లయింది. కేవలం ఉద్యోగులకే కాకుండా, గ్రామాల్లో అభివృద్ధి పనులు, పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వం అదనంగా రూ389 కోట్లను ఆర్థిక శాఖ విడుదల చేసింది. ఈ నిధుల విడుదల ద్వారా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు వేగవంతం కావడంతో పాటు, ఎంతోమంది ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని అంటున్నారు.

# చిలకూరు పూర్వ ప్రధానార్చకులు సౌందర్ రాజన్ కన్నుమూత

## మృతికి పలువురు ప్రముఖులు సంతాపం

**హైదరాబాద్, ఫిబ్రవరి 27 :** చిలుకూరు బాలాజీ ఆలయ పూర్వ ప్రధాన అర్చకుడు సౌందర్ రాజన్ (90) కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సమస్యల కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. శుక్రవారం చిలుకూరులోని నివాసంలో కన్నుమూశారు. ఈ మేరకు ఆయన తనయుడు, ఆలయ ప్రస్తుత ప్రధాన అర్చకుడు రంగరాజన్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఈ ప్రసిద్ధ ఆలయాన్ని సౌందర్ రాజన్ ఎంతో కాలం క్రమశిక్షణతో, సేవానిరతితో నిర్వహించారు. భక్తులతో మమేకమై స్వామి వారి ప్రసాదాన్ని, సేవా విధానాన్ని ఎంతో ప్రశాంతంగా వివరించేవారు. వీసా దేవుడిగా చిలుకూరి ఆలయాన్ని ఆయన ప్రసిద్ధి పొందేలా చేశారు. ఇక్కడ భక్తులందరికీ ఒకేతరహా దర్శనంతో అవకాశ కల్పించారు. హుండీ లేకుండా చేశారు. భక్తులు నేరుగా దర్శనం కలిగించుకునేలా ఆలయాన్ని తీర్చిదిద్దారు. అలాగే ఆలయాన్ని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నించినా కోర్టుల ద్వారా దివంగత సౌందర్ రాజన్ పోరాడి అడ్డుకున్నారు. ఇకపోతే సౌందర్ రాజన్ ఉస్మానియా విశ్విద్యాలంయంలో కామర్స్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. సుదీర్ఘ కాలం ప్రొఫెసర్‌గా, తరవాత ఆయన ఉస్మానియా వర్సిటీ రిజిస్ట్రార్‌గా కూడా పనిచేసి రిటైర్ అయ్యారు. తరవాత వంశపారంపర్య ఆలయ అర్చకవృత్తిలో స్థిరపడ్డారు. ఆయన మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. సమాచారశాఖ మాజీ కమిషనర్ కెవి రమణాచారి, తెలంగాణ శ్రీవైష్ణవసంఘం ప్రతినిధులు కూడా సంతాపం తెలిపారు.

### సౌందర్ రాజన్ మృతికి సిఎం రేవంత్ సంతాపం

ప్రముఖ పుణ్యక్షేత్రం చిలుకూరు శ్రీ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సౌందర రాజన్ మరణించారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యాపకుడిగా, రిజిస్ట్రార్‌గా ఎంతో మంచి పేరు గడించిన సౌందర రాజన్ ఆధ్యాత్మిక చైతన్యం విస్తరింపజేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. చిలుకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. సౌందర రాజన్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్థించారు. సౌందర రాజన్ మృతిపట్ల ముఖ్యమంత్రి వారి కుటుంబానికి, శ్రేయోభిలాషులకు సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకులు సౌందరరాజన్ మృతిపై మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాలపాటు చిలుకూరు బాలాజీ స్వామి సేవలో అంకితభావంతో పనిచేశారని తెలిపారు. గొప్ప అధ్యాత్మికవేత్తగా గుర్తింపు పొందారని వివరించారు. ఆయన మరణం ఆధ్యాత్మిక రంగానికి తీరనిలోటని తెలిపారు.

# ప్రేమ పెళ్లిపై సోదరుడి కర్కశం

## యువకుడిపై స్నేహితులతో కలసి దాడి

## ప్రాణాపాయ స్థితో గాంధీలో చికిత్స

**భువనగిరి,ఫిబ్రవరి27 :** ప్రేమించి పెళ్లి చేసుకున్న యువకుడిపై హత్యాయత్నం జరిగింది. తన చెల్లిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని యువకుడిపై ఓ వ్యక్తి చంపేందుకు ప్రయత్నించాడు. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారంలో చోటుచేసుకుంది. ప్రస్తుతం బాధితుడు గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. హైదరాబాద్‌లోని నేరెడ్‌మెట్ ప్రాంతానికి చెందిన అజయ్, రామలింగంపల్లికి చెందిన యువతి గత కొంతకాలంగా ప్రేమించుకున్నారు. ఇటీవల మూడు రోజుల క్రితం వీరిద్దరు వివాహం చేసుకున్నారు. ఈ క్రమంలో అజయ్‌పై యువతి సోదరుడు పగ పెంచుకున్నాడు. బుధవారం యువతి మొబైల్ నుంచి రామలింగంపల్లికి రావాలంటూ అజయ్‌కి ఆమె సోదరుడు మెసేజ్ చేశాడు. తనను తన ప్రియురాలే పిలిచిందని భావించిన అజయ్ రామలింగంపల్లికి వెళ్లాడు. ఆ గ్రామ శివార్లలోకి రాగానే యువతి సోదరుడు అజయ్‌పై విచక్షణా రహితంగా దాడి చేశాడు. యువతి సోదరుడు, అతని స్నేహితులు అజయ్ కళ్లలో కారం చల్లి... అనంతరం కత్తులతో దాడి చేశారు. అజయ్‌పై 14 సార్లు కత్తితో దాడికి పాల్పడ్డారు. అపస్మారక స్థితిలో పడిపోవడంతో చనిపోయాడని భావించి అక్కడి నుండి వెళ్ళిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలికి చేరుకున్నారు. తీవ్ర గాయాలతో పడి ఉన్న అజయ్‌ని గాంధీకి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సైబర్ క్రమ్ నిందితుడి అరెస్ట్

**హైదారాబాద్,ఫిబ్రవరి27 :** అంతర్జాతీయ సైబర్ క్రైమ్ నిందితుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. కంబోడియా నుంచి వస్తుండగా చెన్నై విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని విశాఖకు చెందిన పెదపూడి ప్రసన్నకుమార్‌గా గుర్తించారు. ఇతడిని మ్యాట్రిమోనియల్, క్రిప్టో ఇన్వెస్ట్ మోసం కేసులో ప్రధాన సూత్రధారిగా గుర్తించారు. ఓ మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్‌లో నకిలీ ప్రొఫైల్ సృష్టించి, బాధితులతో పరిచయం ఏర్పరచుకొని, యువతిగా నటిస్తూ పెళ్లి చేసుకుంటానన్న హామీతో మోసాలకు పాల్పడినట్లు పోలీసులు విచారణలో తేల్చారు. నకిలీ క్రిప్టో ట్రేడింగ్ ద్వారా పెట్టుబడి పెట్టాలని ప్రలోభాలకు గురిచేసినట్లు గుర్తించారు. ఒకరి నుంచి రూ.11 లక్షలు కాజేసినట్లు విచారణలో తేలింది. దాదాపు 400 నుంచి 500 అక్రమ సిమ్ కార్డులు సేకరించి ఫేక్ అకౌంట్లు తెరిచినట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది.

# దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి



## కేటాయించిన స్థలంలోనే చెత్త వేసేలా అవగాహన

## హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీకి ప్రత్యేక చర్యలు

## అవసరమైతే కిచన్‌లలో సీసీ కెమెరాల ఏర్పాటుతో పరిశీలన

## మున్సిపల్ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ సూచనలు

**హైదారాబాద్,ఫిబ్రవరి 27 :** శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ అధికారులు మార్క్ చేసిన చోటనే చెత్త వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేందుకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ఉన్న అన్ని స్ట్రీట్‌లైట్స్‌కు ప్రత్యేక నెంబర్ ఇచ్చి డ్యాష్ బోర్డుకు కనెక్ట్ చేయాలని సూచించారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర పరిధిలో ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. హోటల్స్‌లోని కిచెన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. హోటల్స్‌కి రేటింగ్, సర్టిఫికేట్ ఇచ్చే విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్ వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు. నగరంలోని సిగ్నల్ జంక్షన్స్, సర్కిల్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టాలని సూచించారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలిని సీఎం రేవంత్‌రెడ్డిసూచన చేశారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. హోటల్స్ లోని కిచెన్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలి తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలన్నారు.

# లొంగిన మావోయిస్టులకు అండ

## రివార్డులు త్వరగా అందచేస్తాం

## లొంగిన నేతలతో సీఎం రేవంత్ భేటీ

**హైదారాబాద్,ఫిబ్రవరి27 :** మావోయిస్టుల అగ్రనేతలతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ క్రమంలో మావోయిస్టుల లొంగుబాటు పాలసీపై సీఎం చర్చించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిని పలకరించారాయన. మావోయిస్టుల పునరావాసంపై హామీ ఇచ్చారు. లొంగిపోయిన మావో నేతలపై ఉన్న రివార్డును వెంటనే అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అనుమతిస్తే జైల్లో ఉన్న మావోయిస్టులను కలుస్తామని మావోయిస్టు నేతలు పేర్కొన్నారు. అలాగే , లొంగిపోయిన మావోయిస్టుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. లొంగిపోవ టానికి చొరవ చూపిన ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌కి మావోయిస్ట్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. చట్టప్రకారం పునరావాసం, రక్షణ పరమైన సహకారం తమ ప్రభుత్వం అందిస్తుందని భరోసా కల్పించారు. మావోయిస్టుల లొంగుబాటుపై తెలంగాణ అసెంబ్లీలో ప్రకటన చేస్తానని తెలిపారు. మావోయిస్టులతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు బాగున్నాయని మావోయిస్టులు అన్నారు. ఈ ప్రభుత్వ లొంగుబాటు పాలసీ బాగుందని సీఎంకు మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ తెలిపారు. తమ భవిష్యత్ ప్రణాళికలపై సీఎం రేవంత్‌రెడ్డికి మావోయిస్టు అగ్రనాయకులు వివరించారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన

## కాంగ్రెస్ ఉన్నా.. నడిగడ్డ బీఆర్ఎస్ వెనకే

## పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం

## ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్‌పైనే

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 27 :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, పల్లె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు.ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# వరంగల్ ఆస్పత్రి నిర్మాణంలో నిర్లక్ష్యం

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్

**హైదరాబాద్ :** వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనుల్లో జాప్యంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ప్రజారోగ్యంపై ఎందుకంత నిర్లక్ష్య ధోరణి అని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. 2021 జూన్ 21వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్‌లో దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. 24 అంతస్తులతో రెండు వేలకు పైగా పడకల సామర్థ్యంతో పలు జిల్లాల ప్రజలకు సేవలు అందించేలా ఈ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి రూపకల్పన చేశామని తెలిపారు. రెండేళ్లలో 75 శాతం నిర్మాణ పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. 2023 వరకు కూడా ఈ ప్రాజెక్టు వేగంగా సాగిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పనులు నెమ్మదించాయని చెప్పారు. కావాలనే ఈ ఆస్పత్రి నిర్మాణ పనులను ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు.

# విద్యా కమిషన్‌లో విద్యావేత్తలేరీ ?

## విద్యావేత్తలే లేని కమిటీ నివేదికతో సాధించేదేమిటి

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**హైదారాబాద్, ఫిబ్రవరి 27 :** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యా కమిషన్‌లో అనుభవమున్న విద్యావేత్తలు లేరని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. తెలంగాణ విద్యా కమిషన్‌లో స్కూల్ పిల్లలకు గానీ, కాలేజీ లేదా యూనివర్సిటీ స్థాయిలో బేసిక్ పాఠాలు చెప్పిన అనుభవం ఉన్న విద్యావేత్త ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదికపై హరీష్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. అసలు విద్యావేత్తలే లేని కమిటీని వేసి, వారితో విద్యా విధానంపై నివేదిక ఇప్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యా కమిషన్‌లో అసలైన విద్యావేత్తలు ఎక్కడ అని ప్రశ్నించారు. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న ఇద్దరు ప్రొఫెసర్లు మినహా, ఎడ్యుకేషన్‌లో పీహెచ్‌డీ చేసిన వాళ్లు కానీ, స్కూల్ సిలబస్ తయారీలో, కోర్ సైన్స్ సబ్జెక్టుల్లో పట్టున్న వాళ్లు కానీ ఈ కమిటీలో ఒక్కరైనా లేరని పేర్కొన్నారు. ఈ కమిటీ చైర్మన్ ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అని పైగా ఆయనొక ఇంజనీర్ అని అన్నారు. ఆఫీసులు నడపడం వేరు. చదువులు చెప్పడం వేరు. పరిపాలనలో అనుభవం ఉన్నంత మాత్రాన. పిల్లల సైకాలజీ, పాఠాలు చెప్పే పద్ధతుల మీద పూర్తి అవగాహన ఉన్నట్టా. తెలంగాణ విద్యా భవిష్యత్తును మార్చేంత అర్హత, నైపుణ్యం ఈ కమిటీకి ఉందని మీరు నిజంగానే నమ్ముతున్నారా అంటూ ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యంత కీలకమైన విద్యా కమిషన్‌లో విద్యావేత్తలు, అనుభవం ఉన్న టీచర్లు, పిల్లల మనస్తత్వం తెలిసిన చైల్డ్ సైకాలజిస్టులు, సబ్జెక్ట్ నిపుణులు లేకుండానే రాష్ట్రానికి ఏకంగా ఒక కొత్త విద్యా విధానాన్ని తయారు చేయొచ్చనే గొప్ప ఆలోచన మీకే దక్కుతుందని పేర్కొన్నారు.సిలబస్ ఎలా ఉండాలి, బోధనా పద్ధతులు ఎలా ఉండాలి అనేది గ్రౌండ్ లెవెల్లో పాఠాలు చెబుతున్న సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్ కు తెలుస్తుంది కానీ.. అసలు ఆ సంబంధమే లేని అధికారులకు, వేరే రంగాల వారికి ఎలా తెలుస్తుందని నిలదీశారు. విద్యావ్యవస్థ మీద కనీస అవగాహన లేకుండా, అర్హత లేని వారితో ప్రయోగాలు చేయడం అంటే తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని అన్నారు. విద్యాశాఖను ముఖ్యమంత్రి ఎంత నిర్లక్ష్యంగా గాలికి వదిలేశారో చెప్పడానికి ఈ కమిటీ ఏర్పాటే ఒక ఉదాహరణ అని విమర్శించారు. కొత్త విద్యా విధానం విషయంలో తెలంగాణలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు పారదర్శకతను కోరుకుంటున్నారని తెలిపారు. గడిచిన రెండేండ్లుగా విద్యాశాఖను గాలికి వదిలేసి, సబ్జెక్ట్ తెలిసిన విద్యావేత్తలకు ఈ బాధ్యత అప్పగించకుండా, సంబంధం లేని వారితో కమిటీ వేసి కాలయాపన చేసి ఏం సాధించినట్లని ఆరోపించారు. వేసిన కమిటీ ఎంత గొప్పగా ఉంటే, వారిచ్చిన నివేదిక ఇంకెంత గొప్పగా ఉంటుందో అర్థమవుతున్నదని, విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించే నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.



# జీఐ ఆన్ వీల్స్.. టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం

## బస్సులపై జీఐ వారసత్వ ప్రదర్శన

## జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులు

## జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్ , మంత్రి పొన్నం

**హైదరాబాద్,ఫిబ్రవరి27 :** దేశంలోనే తొలిసారిగా 'జీఐ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వద్ద తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , టీజీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పాల్గొన్నారు.సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, జీఐ గుర్తింపు పొందిన కళారూపాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. తెలంగాణ యువ రాష్ట్రంగా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేసుకోవడం అవసరమని తెలిపారు. సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపమని, సాంస్కృతిక అవగాహన లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం

కాదని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో సంప్రదాయ కళలపై ఆసక్తిని పెంచుతాయని, కళాకారులకు గౌరవాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం గవర్నర్ గారి దూరదృష్టి ఫలితమని తెలిపారు. జీఐ ఉత్పత్తుల ప్రాచుర్యం, మార్కెటింగ్ మరియు విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని చెప్పారు. టీజీఎస్ఆర్టీసీ ద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో అమలు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పోచంపల్లి ఇక్కత్ వరంగల్ , వరంగల్ తివాచీలు (కార్పెట్లు), కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, నారాయణపేట్ చీరలు, చెరియల్ స్క్రోల్ పెయింటింగ్స్, నిర్మల్ పెయింటింగ్స్ వంటి తెలంగాణకు చెందిన ఆరు ప్రముఖ జీఐ హస్తకళలను బస్సులపై ప్రత్యేకంగా ప్రతిష్టించారు. ఈ కళారూపాలు తెలంగాణ కళాకారుల నైపుణ్యానికి ప్రతీకలుగా నిలుస్తూ, ప్రజా రవాణా ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం పొందనున్నాయి. ప్రజా రవాణా వ్యవస్థను సృజనాత్మక వేదికగా మలచి, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలకు చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా చేపట్టటం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ నాగి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమం గవర్నర్ గారి ఆలోచనల ఫలితమని తెలిపారు. బస్సులపై జీఐ కళారూపాలను ప్రదర్శించడం ద్వారా సంస్కృతిని ప్రజలకు చేరువ చేయడంతో పాటు కళాకారులకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యమని చెప్పారు. బస్సులపై ప్రదర్శించిన డిజైన్లను జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నగదు బహుమతులు మెమొంటోలు అందజేశారు. జీఐ గుర్తింపుల సాధనలో సేవలందించిన సుభజిత్ సహా ప్రత్యేకంగా సన్మానించారు. ఆరు జీఐ కళారూపాలకు చెందిన కళాకారులను కూడా ఘనంగా సత్కరించారు.తదనంతరం గవర్నర్ , మంత్రి , జిల్లా కలెక్టర్ టీజీఎస్ఆర్టీసీ అధికారులు కలిసి జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ÷బిగోళిక సూచిక (జీఐ) అనేది ఒక ప్రాంతానికి ప్రత్యేకమైన ఉత్పత్తి లక్షణాలు, నైపుణ్యం, సంప్రదాయాన్ని ప్రతిబింబించే సమిష్టి మేధో సంపత్తి హక్కు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి 18 జీఐ గుర్తింపు పొందిన ఉత్పత్తులు ఉన్నాయి. జీఐ గుర్తింపు ద్వారా సంప్రదాయ కళలు, వారసత్వాన్ని సంరక్షించడం, నకిలీలను నివారించడం, కళాకారులకు గుర్తింపు కల్పించడం, వారి జీవనోపాధిని స్థిరంగా నిలుపుటకు దోహదపడుతుంది. కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రాజశేఖర్ , శ్రీ ఖుస్రో షా ఖాన్, రీజినల్ మేనేజర్లు శ్రీలత , సుధ పరిమళ , జేఎన్ఏఎఫ్ఏయూ ప్రతినిధులు, కళాకారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సౌమ్య కుటుంబానికి విశ్రాంత ఉద్యోగుల బాసట

## ఒకరోజు పెన్షన్ మొత్తం 2.80 లక్షలు సేకరణ

## మంత్రి జూపల్లి చేతుల మీదుగా కుటుంబానికి అందచేత

**హైదరాబాద్,ఫిబ్రవరి27 :** విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి ఎక్సైజ్ శాఖ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అండగా నిలిచింది. అసోసియేషన్ సభ్యులు తమ ఒక రోజు పెన్షన్ మొత్తాన్ని విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు రూ.2.80 లక్షల చెక్కును ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సౌమ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కష్టకాలంలో ఉన్న ఒక సహోద్యోగి కుటుంబానికి విశ్రాంత ఉద్యోగులు తమ పెద్ద మనసుతో అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. అంకితభావంతో పనిచేస్తూ ప్రాణాలు కోల్పోయిన సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం ఇప్పటికే రూ. కోటి ఆర్థిక సాయంతో పాటు, ఆమె సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించిందని గుర్తుచేశారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఎక్సైజ్ సిబ్బంది కృషిని ప్రభుత్వం గుర్తిస్తుందని, వారికి అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో గంజాయి, అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బదిలీల ప్రక్రియకు మోక్షం లభించనుందని మంత్రి జూపల్లి వెల్లడించారు. వారం రోజుల్లోగా సుమారు 2,500 మంది కానిస్టేబుళ్ల బదిలీలను పూర్తి చేస్తామని, అనంతరం ఇతర హోదాల్లోని అధికారుల బదిలీలను దశలవారీగా చేపడతామని వివరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లికార్జున స్వామి జాతరలో చిన్నారి మృతి చెందడం పట్ల మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారని, మిగిలిన వారి కోసం గాలిస్తున్నారని తెలిపారు. తెలంగాణను దేశీ, విదేశీ పర్యాటకులకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చేందుకు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. నూతన పర్యాటక విధానం ద్వారా వాటర్ స్పోర్ట్స్, ఎకో, వెల్నెస్ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. పర్యాటక ప్రాంతాలకు వెళ్లే రహదారుల వెంట పర్యాటకులకు సమాచారం అందించే సైన్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు ముకుంద రెడ్డి, ప్రతినిధులు విష్ణు స్వరూప్ రెడ్డి, నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, సౌమ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ కేసులో 'క్లీన్ చిట్'

మొదటి పేజీ తరువాయి

తెలిపింది. వారిపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో సీబీఐ విఫలమైందని వ్యాఖ్యానించింది. ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం ఊహాగానాల ఆధారంగా ఈ కేసులో కుట్ర జరిగిందని సీబీఐ అధికారులు ఆరోపించారని న్యాయస్థానం పేర్కొంది. కానీ దానిని నిరూపించడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎక్సైజ్ పాలసీపై ముగ్గురు న్యాయ నిపుణుల అభిప్రాయాలు తమ కేసుకు మద్దతు ఇస్తున్నాయని గతంలో సీబీఐ చేసిన ప్రకటనపై స్పష్టత ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. ఈ కోర్టు తీర్పును సవాలుచేస్తూ సీబీఐ అధికారులు దిల్లీ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. దిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని.. ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు వీరు అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్‌దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, ఇతర ఆప్ నేతలు, మాజీ తెలంగాణ ఎంపీ కవితలను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం వారు బెయిల్‌పై విడుదలయ్యారు.ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్



కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. సీబీఐ కోర్టు ఈ కేసునుంచి కేజ్రీవాల్‌ను డిశ్చార్జ్ చేసింది. శుక్రవారం ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై ది రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. సీబీఐ వేసిన చార్జ్‌షీట్‌లో మెరిట్ లేదని కోర్టు పేర్కొంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి సిసోడియాకు కూడా క్లీన్‌చిట్ ఇచ్చింది. కవితతో పాటు 23 మంది నిందితులు తప్పు చేసినట్టు సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. అందరికీ క్లీన్ చిట్ ఇచ్చింది. అయితే, రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును సీబీఐ సవాల్ చేయనుంది.

# న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది

## కడిగిన ముత్యంలా బయటకు వస్తానని ఆనాడే చెప్పా

## కష్టకాలంలో అండగా నిలిచి వారిందరికీ కృతజ్ఞతలు

## ఢిల్లీ కోర్టు తీర్పుపై కవిత హర్షం

**హైదరాబాద్, ఫిబ్రవరి27 :** న్యాయవ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత అన్నారు. తను నిందితురాలిగా ఉన్న దిల్లీ మద్యం కేసును కోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. నేను కడిగిన ముత్యంలా బయటికి వస్తానని తెలంగాణ ప్రజలకు మొదట్నుంచి చెబుతున్నాను. అలాగే వచ్చాను. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పాను. అదే నిజమైంది. దీంతో నేను, నా కుటుంబం కొన్ని నెలలపాటు క్షోభ అనుభవించాం. విపక్షాలను వేధించేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారు. కోర్టు తీర్పు రాకుండానే నాపై కొందరు అనుచితంగా మాట్లాడారు. కష్ట సమయంలో అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాను అని కవిత అన్నారు. కోర్టు తీర్పు వెలువడిన అనంతరం 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో ఆమె పోస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చీట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్. అరవింద్ కేజ్రీవాల్, సిసోడియాతో పాటు కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది. లిక్కర్ కేసులో ఐదు నెలల పాటు కవిత



జైల్లో ఉన్నారు. లిక్కర్ కేసులో కోర్టు తీర్పుపై కవిత స్పందించారు. కవిత మాట్లాడుతూ.. నిజం గెలిచింది.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చా.. నా తల్లిదండ్రులు, అత్తామామలు మాకు అండగా నిలిచారు.. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని టా÷-గ్గ÷ట్ చేయడానికే ఈ కేసు పెట్టారు.. నన్ను మూడేళ్ల పాటు నానా మాటలు అన్నారు.. సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశారు.. రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని నిరూపితమైంది.. నాకు అండగా నిలిచిన వారిని మరిచిపోను అంటూ కవిత భావోద్వేగానికి గురైంది.

# బిఆర్ఎస్ ఓటమి స్వయంకృతపరాధమే

## లిక్కర్ కేసుతో ఓటమి అన్నది బోగస్

## కెటిఆర్ ట్వీట్‌పై మండిపడ్డ కవిత

**హైదరాబాద్, ఫిబ్రవరి27 :** దిల్లీ మద్యం కేసు కారణంగానే బిఆర్ఎస్ ఓటమి చెందిందని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. స్వయంకృతంతో ఓడిపోయిన వారు ఇప్పుడు ఈ కేసే కారణమని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. మద్యం కేసులో తన తప్పు తేలకుండానే వ్యక్తిత్వ హననం చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెల్లడైన తర్వాత ఎక్స్‌లో తన అన్న కేటీఆర్ పెట్టిన పోస్టు చూశానని, నాపై పెట్టిన కేసు వల్లే బీఆర్ఎస్ ఓడిందనట్లుగా ఆయన పోస్టు చేశారని అన్నారు. బీఆర్ఎస్ నేతలను నేను సూటిగా ప్రశ్నిస్తున్నా. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి నేను కారణమా? ప్రజలకు ఇళ్లు ఇవ్వకపోవడం బీఆర్ఎస్ ఓటమికి కారణం. ఉద్యోగాలు ఇవ్వకపోవడం కారణం. అభ్యర్థులను మార్చకుండా దోపిడీదారులకే మళ్లీ టికెట్లు ఇవ్వడం కారణం. అన్నిటికంటే ముఖ్యంగా మీ అహంకార ధోరణెళి పార్టీ ఓటమికి కారణం అంటూ ఏకి పారేశారు. ఇవాళ కోర్టు తీర్పును మీకు అనుకూలంగా మార్చుకొని మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ఓటమిని నా మెడలో వేయాలని చూడటం కరెక్ట్ కాదు. కేటీఆర్.. ఇప్పటికైనా మీరు ప్రజల తీర్పును గౌరవించాలని అన్నారు. నేను కడిగిన ముత్యంలా వస్తానని అన్నారు. అలాగే తీర్పుతో రుజువు అయ్యిందన్నారు. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితకు క్లీన్‌చిట్ ఇస్తూ వచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. 'మద్యం కుంభకోణం పేరుతో దిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని కూల్చారు. ఈ కుంభకోణం కారణంగానే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలైంది. ఇవాళ కవితకు అనుకూలంగా వచ్చిన తీర్పుతో న్యాయం జరిగింది. ఇదే విధంగా మా నాయకులపై పెట్టిన ప్రతి కేసు రాజకీయ కక్షలో భాగమే. నిజాలు బయటకు రానంత కాలం కాంగ్రెస్, భాజపా దుష్ప్రచారాలను చూస్తూనే ఉంటాం అని పేర్కొన్నారు.

# కూకట్‌పల్లిలో గజం రూ.2.65 లక్షలు

## హౌజింగ్ బోర్డు కాలనీలో వేలం వెర్రి

**హైదరాబాద్,ఫిబ్రవరి27 :** హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించిన హౌసింగ్ బోర్డు వేలం మరోసారి రికార్డు సృష్టించింది. ఈ వేలంలో గజం భూమి ధర రూ.2.65 లక్షలకు చేరుకోవడం రియల్ ఎస్టేట్ రంగంలో సంచలనంగా మారింది. భారీ సంఖ్యలో బిడ్డర్లు పాల్గొనడంతో ప్లాట్లు,

ప్లాట్లకు ఊహించని స్థాయిలో ధరలు నమోదయ్యాయి. ఈ వేలం ద్వారా మొత్తం రూ.24.26 కోట్ల ఆదాయం హౌసింగ్ బోర్డుకు లభించింది. ఇది నగరంలో రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు ఉన్న భారీ డిమాండ్‌ను స్పష్టంగా తెలియజేస్తోంది. కేపీహెచ్‌బీ కాలనీలో నిర్వహించిన ఈ వేలంలో ఓపెన్ ప్లాట్లకు భారీ పోటీ నెలకొంది. కనీస అప్‌సెట్ ధర గజానికి రూ.1.30 లక్షలుగా నిర్ణయించగా, బిడ్డర్ల మధ్య తీవ్ర పోటీ నెలకొనడంతో గజం ధర రూ.2.65 లక్షలకు చేరింది. ఇది ఆ ప్రాంతంలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక ధరగా అధికారులు పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో కేపీహెచ్‌బీ కాలనీకి ఉన్న ప్రాధాన్యం, అభివృద్ధి చెందిన మౌలిక వసతులు, మెట్రో, రహదారి సౌకర్యాలు ఈ ధరలు పెరగడానికి ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు. ఈ వేలంలో మొత్తం 40 మంది బిడ్డర్లు పాల్గొన్నారు. ప్రతి ప్లాట్, పఎ÷-లాట్ కోసం తీవ్రమైన పోటీ జరిగింది. ముఖ్యంగా ఫేజ్?1, ఫేజ్?2లోని ధర్మారెడ్డి కాలనీలో ఉన్న 4 ఓపెన్ ప్లాట్లకు భారీ డిమాండ్ పలికింది. ప్లాట్ల సంఖ్య పరిమితంగా ఉండటంతో బిడ్డర్లు అధిక ధరలకు కొనుగోలు చేయడానికి ముందుకు వచ్చారు. ఇది ఆ ప్రాంతంలో పెట్టుబడులకు ఉన్న ఆకర్షణను సూచిస్తోంది. ఫేజ్15లోని సంపూర్ణం అపార్ట్‌మెంట్‌లో ఉన్న 8 ఎ÷-లాట్లను కూడా ఈ వేలంలో విక్రయించారు. 1400 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ఎ÷-లాట్ గరిష్టంగా రూ.1.10 కోట్లకు అమ్ముడుపోయింది. ఈ ఎ÷-లాట్లకు అప్‌సెట్ ధర రూ.90 లక్షలుగా నిర్ణయించగా, బిడ్డర్ల పోటీ కారణంగా ధరలు గణనీయంగా పెరిగాయి. అన్ని ప్లాట్ల అప్‌సెట్ ధర కంటే ఎక్కువ ధరలకు విక్రయించటం విశేషం. ఈ వేలం ద్వారా హౌసింగ్ బోర్డుకు మొత్తం రూ.24.26 కోట్ల ఆదాయం వచ్చింది. ఇది తెలంగాణ ప్రభుత్వానికి పెద్ద ఆదాయ వనరుగా నిలిచింది. రియల్ ఎస్టేట్ రంగంలో కేపీహెచ్‌బీ కాలనీకి ఉన్న డిమాండ్‌ను ఈ వేలం మరోసారి నిరూపించింది. హైదరాబాద్‌లో భూమి, ఎ÷-లాట్ల ధరలు నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు ఈ ప్రాంతంపై ప్రత్యేక ఆసక్తి చూపుతున్నారు. కేపీహెచ్‌బీ కాలనీ హైదరాబాద్‌లో అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో ఒకటి. మెట్రో రైలు, ప్రధాన రహదారులు, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, షాపింగ్ మాల్స్ వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో ఈ ప్రాంతానికి భారీ డిమాండ్ ఉంది. ఇలాంటి వేలం పాటలు భవిష్యత్తులో కూడా కొనసాగితే, భూమి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.

# బిఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు అబద్ధం

**క్యాతనపల్లిలో రౌడీయిజం చేసిన బాల్క సుమన్**

**హింసకు తామెప్పుడూ వ్యతిరేకం: మంత్రి వివేక్**

**మంచిర్యాల, ఫిబ్రవరి 27 :** ఇప్పటి వరకు ఏ ఒక్క బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయించలేదని మంత్రి వివేక్ వెంకటస్వామి చెప్పారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికలో ఎక్స్ అఫిషియో ఓటు హక్కు వినియోగించుకోవడానికి వెళ్తుంటే మమ్మల్ని అడ్డుకుని బీఆర్ఎస్ నాయకులు దాడులు చేశారని ఫైర్ అయ్యారు. బాల్క సుమన్ ట్రాఫిక్ కోన్‌ను మా కార్లపై విసిరాడని.. కావాలనే మాపై ఉద్దేశ్యపూరితంగా దాడులు చేశారని అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో జరిగిన దాడి ఘటనపై మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందించారు. కావాలనే బీఆర్ఎస్ నాయకులు మాపై ఉద్దేశ్య పూర్వకంగా దాడులు చేశారన్నారు. బీఆర్ఎస్ నాయకుల దాడిలో ఒక కానిస్టేబుల్‌కు తల పగిలి తీవ్ర గాయాలు అయ్యాయని.. అలాగే కాంగ్రెస్ కార్యకర్త కూడా గాయపడ్డారని తెలిపారు. శుక్రవారం చెన్నూరులో మంత్రి వివేక్ మీడియాతో మాట్లాడుతూ.. క్యాతనపల్లి మున్సిపాలిటీ పాలక వర్గ ఎన్నికను అడ్డుకుంటున్నానని నాపై దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఓటు వేసే హక్కును బాల్క సుమన్ హరించారని.. ఈ సారి ఎలాంటి బెదిరింపులకు పాల్పడకుండా ప్రజా పాలనను నడిపించామన్నారు. నేను ఎప్పుడు వయిలెన్స్‌ను ప్రోత్సహించనన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే కాలంలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. బీఆర్ఎస్ శ్రేణుల దాడిలో కానిస్టేబుల్?కు తీవ్ర గాయాలు కావడంతోనే బాల్క సుమన్?ను అరెస్ట్ చేశారని.. కానీ ఇందులో నా పాత్ర ఉందని బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన బాల్క సుమన్ ఒక ఎమ్మెల్యేపై స్వయంగా దాడి చేయడం సిగ్గు చేటన్నారు. హరీష్ రావు, కేటీఆర్ జైలుకు వెళ్లి సుమన్ పరామర్శిస్తున్నారు.. అంటే వారు దాడులను ప్రోత్సహిస్తున్నారనే అర్థమన్నారు. చట్టవ్యతిరేక పనులు ఎవరూ చేసిన చట్టం తన పని తాను చూసుకుంటుందని పేర్కొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసం కృషి

**72 ఏళ్లలో లేని అభివృద్ధిని రెండేళ్లకే సాధించా**

**గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా నిధులు తెచ్చా**

**విద్యుత్ సబ్‌స్టేషన్ శంకుస్థాపనలో మంత్రి వాకిటి**

**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 27 :** మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలనీ వాడ్వాట్ గ్రామం, ఉట్కూర్ మండలం పులి మామిడి గ్రామాల్లో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌ల నిర్మాణం కోసం రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి భూమి పూజ చేశారు. అవమానాలు పడినందుకే రాజకీయాల్లో వచ్చానని, ఈ ప్రాంతం గురించి ఆలోచన చేసి ఉన్నతస్థాయిలో నిలిపేందుకు కృషి చేయాలన్నదే సంకల్పమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల కోసం పనిచేసుకుంటూ, మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పాడుపడుతున్నానని అన్నారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అనేక అభాండాలు నా మీద వేశారు.
ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన మక్తల్ మున్సిపల్‌లో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం పనిచేస్తాను. 72 సంవత్సరాల్లు14 మంది ఎమ్మెల్యేలు మక్తల్ నియోజకవర్గానికి తెచ్చింది రూ.296 కోట్లు మాత్రమే. రెండేళ్లలో మాత్రం రూ. 1035 కోట్లు తెచ్చాను అని అన్నారు.ప్రశ్నించడం మంచిదే కానీ ప్రాంతం అభివృద్ధి కోసం పనిచేసేవాళ్లను అవమానించవద్దన్నారు. ఖచ్చితంగా మార్పు రావాలి. అందరికీ విద్య కావాలి, చదువు మాత్రమే అన్నింటికీ పరిష్కారం అని మంత్రి అన్నారు.మన తరాలు అభివృద్ధి తెలువకుండా బతికిన్నాయి.మనకన్నా వెనుకబడిన నియోజకవర్గాలు అభివృద్ధిలో ముందుకు పరుగులు పెడుతున్నాయి. అడిగే అవకాశం ఉన్న అడగక పోవడంతో వెనుకబడిపోయాం.మన ముందు తరాలు బానిసలుగా కాకుండా, వారి భవిష్యత్ కోసం కృషిచేయాల్సిన బాధ్యత మనది అని మంత్రి అన్నారు.ఈ సబ్‌స్టేషన్ ఎప్పుడో పూర్తికావాలి..అభివృద్ధికి అడ్డుపడుతున్నవారిని దాటుకొని ముందుకుపోవాలి.అభివృద్ధి చెందకుండా అడ్డుకున్నారు, అయినా ముందుకు పోతున్నాం.అనేక రకాలుగా అవమానాలకు గురిచేస్తున్నారు.ఎన్ని అవమానాలు చేసినా నేను భయపడను, బెదరను, అభివృద్ధి కోసమే పనిచేస్తా.చంపాలని కూడా ప్రయత్నం చేశారు..మరణాన్ని దేవుడు నిర్ణయిస్తేనే జరుగుతుంది.చావులకు భయపడను ఈ ప్రాంతం అనేక రంగాల్లో ఆర్థికంగా ఎదగలేని పరిస్థితి నుంచి అభివృద్ధి వైపు ఈ ప్రాంతాన్ని నడిపిస్తా.ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌లో అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తా.పులిమామిడి గ్రామ అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నా. ఈగ్రామ యువత భవిష్యత్ కోసం పనిచేస్తా-మంత్రి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు.

# జూబ్లీహిల్స్ ఫ్లై ఓవర్ పనులు ప్రారభం

**ట్రాఫిక్ మళ్లింపు చేపట్టిన పోలీసులు**

**పనులు పరిశీలించిన సిపి సజ్జన్నార్**

**హైదరాబాద్,ఫిబ్రవరి27 :** బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2లో పార్క్ హయత్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. నిర్మాణ పనులని మేఘా నిర్మాణ సంస్థ ప్రారంభించింది. వంతెన నిర్మాణ పనులు ప్రారంభమైన ప్రాంతాన్ని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరిశీలించారు. సీపీ సజ్జనార్‌తో పాటు ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. ÷÷-లఓల్గ÷వర్ నిర్మాణ పనులు ప్రారంభమైన సందర్భంగా శుక్రవారం నుంచి పలుమార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. ఇందులో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఏడు ÷÷-లఓల్గ÷వర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ రోజు పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు. ఇవాళ నుంచి నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. ఇప్పటికే వాహనదారులకు పలు సూచనలు చేశామని అన్నారు. రెండు సంవత్సరాల్లో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్లాన్ చేశామని తెలిపారు. నిర్మాణ సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎ÷-లాన్ చేశామని చెప్పుకొచ్చారు. ÷÷-లఓల్గ÷వర్ నిర్మాణ సమయంలో ప్రజలు సహకరించాలని కోరారు. వివిధ ప్రాంతాల్లో నిర్మాణ పనులు దశల వారీగా జరుగుతాయని వెల్లడించారు. రాత్రి వేళ ఎక్కువగా పనులు చేయాలని నిర్మాణ సంస్థలను కోరామని అన్నారు. బేస్‌మెంట్ పూర్తి అయితే తర్వాత ట్రాఫిక్ ఆంక్షలు సవరించే అవకాశం ఉంటుందని తెలిపారు. 7 అండర్ పాసులు, 7 ÷÷-ల ఓవర్లు అందుబాటులోకి వస్తే ఆయా రోడ్లు సిగ్నల్ ఫ్రీగా మారుతాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బీఆర్ పార్కు చుట్టూ 7 ఫ్లై ఓవర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం ప్రారంభమైందని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ తెలిపారు. ఈ సందర్భంగా జోయల్ డేవిస్ మాట్లాడుతూ నిర్మాణ పనులను దృష్టిలో ఉంచుకొని వాహనదారులకు ట్రాఫిక్ అడ్వైజరీ జారీ చేశామని అన్నారు. పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళ్లే వాహనాలు శ్రీనగర్ కాలనీ, ఇంద్రానగర్ బస్తీ మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లాలని జోయల్ డేవిస్ సూచించారు. మాసబ్ ట్యాంక్ నుంచి కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లే వాహనాలు రోడ్ నెంబర్- 45 మీదుగా వెళ్లాలని అన్నారు. రెండున్నర నెలలపాటు బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2లో పిల్లర్స్ పనులు కొనసాగుతాయిని వివరించారు. రెండున్నర నెలలపాటు కొంత ట్రాఫిక్ సమస్య ఉంటుందని.. పరిస్థితులను బట్టి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. పీక్ అవర్స్‌లో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని తెలిపారు. నిర్మాణ పనులు ప్రారంభమైనందున వాహనదారులు పోలీసులకు సహకరించాలని జోయల్ డేవిస్ కోరారు.

# రచ్చకెక్కిన విజయ్ వ్యక్తిగత జీవితం

**భర్తతో మానసికంగా ఐదేళ్లుగా దూరంగా ఉన్నట్లు సంగీత వెల్లడి**

**ఇక వేగలేనంటూ చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో విడాకులకు దరఖాస్తు**

**రాజకీయంగా దెబ్బేనంటున్న పరిశీలకులు**



**చెన్న,ఫిబ్రవరి27 :** తమిళ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ వ్యక్తిగత జీవితం చర్చనీయాంశంగా మారింది. ఆయన భార్య సంగీత సంచలన ఆరోపణలు చేశారు. ఐదేళ్ల కిందటే తాము మానసికంగా విడిపోయామని విజయ్ భార్య సంగీత అన్నారు. విజయ్‌కి ఓ నటితో వివాహేతర సంబంధం ఉందని ఆరోపించారు. ఆ నటితో విదేశాలకు, పార్టీలకు విజయ్ వెళ్తారని చెప్పుకొచ్చారు. విజయ్ తనను వేధింపులకు గురి చేస్తున్నారని.. ఇది ఇలాగే కొనసాగితే ఆ నటి పేరు బయటపెడతానంటూ సంగీత హెచ్చరించారు. వివాహేతర సంబంధం ఓ ద్రోహమని సంగీత ఫైర్ అయ్యారు. విజయ్ వివాహేతర సంబంధం గురించి 2021లో తెలిసిందని అన్నారు. ఆ నటితో సంబంధం తెంచుకుంటానని విజయ్ తనతో చెప్పారని ప్రస్తావించారు. మాట తప్పి ఆ సంబంధాన్ని కొనసాగిస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో పదేపదే తమ మధ్య విభేదాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఆ నటికి మద్దతుగా విజయ్ మాట్లాడుతూ వచ్చారని.. ఆయన నిర్లక్ష్యం కారణంగా తాను ఒంటరినయ్యానని సంగీత పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన భార్య సంగీత చెంగల్‌పట్టు కుటుంబ న్యాయస్థానంలో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారం తమిళనాడు రాజకీయ, సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివాహ జీవితం సజావుగా కొనసాగడం లేదని, వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. న్యాయస్థానం ఈ పిటిషన్‌ను స్వీకరించగా.. ఏప్రిల్ 20వ తేదీన కోర్టుకు హాజరుకావాలని విజయ్‌కు నోటీసులు జారీ చేసింది. విజయ్, సంగీత వివాహం 1999లో జరిగింది. సంగీత లండన్‌కు చెందిన తమిళ కుటుంబానికి చెందినవారు. విజయ్ నటుడిగా ఎదుగుతున్న సమయంలో ఆయన అభిమానిగా సంగీత పరిచయం అయ్యారు. ఆ పరిచయం ప్రేమగా మారింది. కుటుంబ సభ్యుల సమ్మతితో వీరిద్దరూ పెళ్లి చేసుకున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, వివాహమైన కొంతకాలం తర్వాతే ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు ప్రారంభమైనట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా వీరిద్దరూ వేర్వేరుగా జీవిస్తున్నారని సినీవర్గాల్లో ప్రచారం ఉంది. ప్రత్యేకంగా విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత వ్యక్తిగత జీవితంలో మార్పులు వచ్చాయని కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య విభేదాలు మరింత పెరిగినట్లు తెలుస్తోంది. ఇప్పుడు సంగీత విడాకులు కోరుతూ పిటిషన్ వేయడంతో ఈ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. విజయ్, త్రిషకు మధ్య సంబంధం ఉందంటూ గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల తమిళనాడుకు చెందిన కొందరు రాజకీయ నేతలు సైతం ఇవే కామెంట్స్ చేశారు. విజయ్ త్రిష ఇంటిని విడిచి ప్రజల్లోకి రావాలంటూ బీజేపీ నాయకుడు నయినర్ నాగేంద్రన్ కామెంట్ చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు తమిళనాట పెద్ద వివాదానికి దారి తీశాయి. ఈ వ్యాఖ్యలపై త్రిష తీవ్రంగా స్పందించడం.. ఆ తర్వాత నాగేంద్రన్ క్షమాపణలు చెప్పడంతో వివాదం కాస్త సద్దుమణిగింది. ఇంతలో సంగీత విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించడంతో.. విజయ్ - త్రిష రిలేషన్ ఆరోపణలకు మరింత బలం చేకూరినట్లయ్యింది. విజయ్ ఇటీవలే రాజకీయాల్లోకి ప్రవేశించి తమిళగ వెట్రి కళగం పార్టీని స్థాపించారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకుని ఆయన రాజకీయ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఈ సమయంలో వ్యక్తిగత జీవితంలో ఇలాంటి పరిణామం చోటుచేసుకోవడం ఆయన రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందా అనే చర్చ జరుగుతోంది. అయితే, విజయ్ అభిమానులు మాత్రం ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. విజయ్ తమిళ సినీ పరిశ్రమలో అత్యంత ప్రజాదరణ పొందిన నటుల్లో ఒకరు. ఆయన వ్యక్తిగత జీవితంపై వచ్చిన ఈ వార్త అభిమానులను కలవరపరిచింది. సోషల్ మీడియాలో అభిమానులు తమ స్పందనలు తెలియజేస్తున్నారు.

# రాజస్థాన్‌లో మూడు నగరాల పేర్లు మార్పు

**మౌంట్ అబూ ఇకనుంచి అబూరాజ్**

**జైపూర్,ఫిబ్రవరి27 :** మూడు ప్రముఖ నగరాలు, పట్టణాల పేర్లను మారుస్తున్నట్టు రాజస్థాన్ ప్రభుత్వం శుక్రవారంనాడు ప్రకటించింది. ప్రఖ్యాత హిల్‌స్టేషన్ మౌంట్ ఆబూ ఇక నుంచి ఆబూ రాజ్‌గా పేరుమార్పు సంతరించుకుంటుంది. జహాజ్‌పూర్ పేరు యజ్ఞపూర్‌గా, కామా పేరు కామవన్‌గా మారనున్నాయి. ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారంనాడు ఈమేరకు ప్రకటించారు. రాజస్థాన్‌లోని ఏకైక హిల్‌స్టేషన్‌గా మౌంట్ ఆబూకు పేరుంది. ఆరావళి పర్వత శ్రేణిలోని మౌంట్ ఆబూ ప్రధాన పర్యాటక కేంద్రంగా టూరిస్టులను ఆకర్షిస్తోంది. చల్లటి వాతావరణం, నదులు, సరస్సులు, జలపాతాలు, పచ్చని వాతావరణంతో ఏడాదంతా విజిటర్లను అహ్లాదపరుస్తోంది. అలాగే, భిల్వారా జిల్లాలోని జహాజ్‌పూర్ సంస్కృతి, మత ప్రాధాన్యత కలిగిన చారిత్రక పట్టణం. రాజపుత్రుల కాలం నాటి పురాతన ఆలయాలు, మెట్లబావులు, వారసత్వ కట్టడాలు ఎన్నో ఈ ప్రాంతంలో ఉన్నాయి. కాగా, భరత్ జిల్లాలోని కామా పట్టణం సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. బ్రజ్ ప్రాంతంలో భాగంగా శ్రీకృష్ణుడు తన బాల్యాన్ని గడిపిన ప్రదేశంగా ఇది ప్రసిద్ధి చెందింది.

# దేశ ఆర్థిక వ్యవస్థలో మార్పు

**7.8శాతం వృద్ధి రేటు నమోదు**




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి27 :** 2025-26 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో దేశ ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధి రేటు నమోదు చేసింది. గతేడాది 7.4శాతం కన్నా పెరిగినట్లు కేంద్రం శుక్రవారం తెలిపింది. నూతన జిఎస్‌టి సిరీస్ ప్రకారం ఆర్థిక అంచనాల కోసం 2022-23ని బేసిక్ ఇయర్‌గా తీసుకున్నట్లు తెలిపింది. గతంలో ఇది 2011-12గా ఉండేది. ÷ఔతన సిరీస్ ప్రకారం ప్రస్తుత సంవత్సరంలో స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) 7.6శాతంగా అంచనా వేసినట్లు గణాంకాల మరియు కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ తెలిపింది. గతేడాది జనవరిలో అంచనా విడుదలైన అంచనాల ప్రకారం.. ఇది 7.4శాతంగా ఉంది. 2025-26 జులై-సెప్టెంబర్ కాలానికి వృద్ధి రేటును 8.2శాతం నుండి 8.4శాతానికి పెంచారు. అయితే మొదటి త్రైమాసికంలో వృద్ధి రేటును 7.8శాతం నుండి 7.6శాతానికి తగ్గించారు.

# అమెరికా వీసా పాలసీల్లో గందరగోళం

**45శాతం తగ్గిన విద్యార్థుల సంఖ్య**

**ఇండియన్ మేనేజ్‌మెంట్ కోరసులకు పెరిగిన డిమాండ్**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి27 :** ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లాలనేది ఒకప్పుడు ఎంతోమంది భారతీయ విద్యార్థుల కల. కానీ.. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. అమెరికాలో వీసాలపై నెలకొన్న అనిశ్చితి, ట్రంప్ పరిపాలనలో తీసుకుంటున్న నిర్ణయాలు అమెరికాకు వెళ్లి చదువుకోవాలనే భారతీయ విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లాయి. గ్రాడ్యుయేషన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన శ్వేతపత్రంలోని అంశాలు ఈ విషయాన్ని స్పష్టం చేశాయి. అమెరికా యూనివర్సిటీల్లో చదువుతున్న భారతీయ విద్యార్థుల సంఖ్య ఆగస్ట్ 2025 నాటికి 45 శాతం తగ్గిందని శ్వేతపత్రంలో స్పష్టం చేసింది. అయితే.. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. ఇండియన్ గ్రాడ్యుయేషన్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్స్‌కు దరఖాస్తుల సంఖ్య అంతర్జాతీయంగా 25 శాతం పెరగడం విశేషం. వీసా పాలసీల్లో నెలకొన్న సమస్యలు, గందరగోళం కారణంగా.. ఉత్తర అమెరికా స్టడీ కారిడార్ ఆధిపత్యం దారుణంగా పడిపోయింది. ఈ పరిణామం.. ఆసియా దేశాలకు, ఐరోపా దేశాలకు అనుకూలంగా మారింది. అంతర్జాతీయంగా ఆసియా, ఐరోపా దేశాల్లో విదేశీ విద్యార్థుల దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కెనడా, అమెరికా, జఐలో వీసా విధానంలో మార్పులు, రాజకీయ పరిస్థితులు వీసా దరఖాస్తులు తగ్గడానికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. అమెరికాలో చదువుకోవాలనుకునే మన దేశ విద్యార్థులకు ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు కష్టాలు తెచ్చిపెడుతున్న సంగతి తెలిసిందే. వీసా రూల్స్?ను కఠినతరం చేయడం, వలస చట్టాలకు ట్రంప్?పదును పెట్టడంతో అక్కడ చదువుకోవాలనుకునే వారికి ఈ నిర్ణయాలు తలనొప్పిగా మారాయి. గతంలో ఎన్నడూ లేనంతగా విద్యార్థుల వీసాలు తిరస్కరణకు గురవుతున్నాయి. వీసా వచ్చినవాళ్లు అక్కడ చదువుకుందామని అనుకున్నా.. ఆ చదువుల ఖర్చు తడిసి మోపెడవుతున్నది. ఇటు పార్ట్? టైం జాబ్?లు చేసుకోవడానికీ అవకాశాలు లేకుండా పోతుండడంతో అమెరికా మీద స్టూడెంట్స్? ఆశలు వదిలేసుకుం టున్నారు. ఆ దేశానికి బదులు ఇతర దేశాలపై ఆసక్తి చూపిస్తున్నారు. అమెరికాలో ఫీజులు కూడా భారంగా మారుతున్నాయి. గత ఐదేండ్లతో పోలిస్తే అక్కడ చదువుల ఖర్చులు రెట్టింపయ్యాయి. ప్రస్తుతం ప్రైవేట్?వర్సిటీల్లో చదవాలంటే రూ.40 లక్షల దాకా ఖర్చు చేయాల్సి వస్తున్నది. గతంలో రూ.25 లక్షల వరకు ఖర్చయ్యేది. ప్రభుత్వ వర్సిటీల్లో చదివేందుకు రూ.17 లక్షల దాకా ప్రస్తుతం ఖర్చు చేయాల్సిన పరిస్థితులున్నాయని, గతంలో అందులో సగమే ఉండేదని స్టూడెంట్స్ చెబుతున్నారు. ఇప్పుడు తిండి తిప్పలు, ఇతరత్రా ఖర్చులకూ ఏటా రూ.12 లక్షలు, హెల్త్? ఇన్సూరెన్స్?కు మరో రూ.లక్షన్నర దాకా ఖర్చు చేయాల్సి వస్తున్నదని అంటున్నారు.

# మెడికల్ సీట్ల పేరుతో వందమందికి మోసం

**ఇద్దరు కేటుగాళ్లను అరెస్ట్ చేసిన పోలీసులు**

**హైదరాబాద్,ఫిబ్రవరి27 :** మెడికల్ సీట్లు ఇప్పిస్తామని చెప్పి దాదాపు 40 లక్షల రూపాయలు మోసం చేసిన ఘటన కుత్బుల్లాపూర్, పేట్ బాషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శుక్రవారం మోసానికి పాల్పడిన ఇద్దరు కేటుగాళ్లను పేట్ బాషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. జీడిమెట్ల విలేజ్ లోని ఓ బాధితుని ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు ఎస్.హెచ్ఓ తెలిపారు. ఈ కేసులో ఇద్దరు నిందితులు అర్వింద్ రావు(40), న్యూఢిల్లీ, వెంకటరావు(58) హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. దేశవ్యాప్తంగా నీట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులే టార్గెట్ గా దాదాపు 100 మందిని మోసం చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. దాదాపు 2 కోట్ల50 లక్షలకు పైగా మోసం చేసినట్టు పోలీసుల వెల్లడించారు. నిందితుల నుంచి నకిలీ అలాట్‌మెంట్ లెటర్స్, ఐడీలు, నకిలీ ఒప్పందపత్రాలు, 4 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు.

# రాష్ట్రంలో కేన్సర్ నివారణ దిశగా మరో ముందడుగు

**హైదరాబాద్,ఫిబ్రవరి27 :** సర్వైకల్ కేన్సర్ నివారణే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ చేపట్టనున్నారు. కింగ్ కోఠి డిస్ట్రిక్ట్ హాస్పిటల్‌లో శనివారం ఉదయం 11 గంటలకు వ్యాక్సినేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 లక్షల మంది బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు ఆరోగ్యశాఖ తెలిపింది.



# మోదీని కలిసిన విరోష్ దంపతులు

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా దంపతులు భారత ప్రధాని నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిసినట్లు సమాచారం. హైదరాబాద్‌లో మార్చి 4న నిర్వహించనున్న తమ వివాహ విందుకు ఆయనను ఆహ్వానించినట్టు తెలుస్తోంది. ప్రధానితో కలిసి తీసుకున్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటికే ఈ వేడుకకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులను ఆహ్వానించినట్టు సమాచారం. హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో ఈ రిసెప్షన్‌ను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్లో వీరి వివాహం సాదాసీదాగా జరిగింది. ఆ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులే హాజరయ్యారు. అందుకే హైదరాబాద్‌లో సినీ, రాజకీయ రంగాల ప్రముఖులతో భారీ స్థాయిలో రిసెప్షన్‌ను ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశముంది.





# ఇంత ఎలా సాధ్యం మందాకిని

మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న 'వారణాసి' సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న ప్రియాంక చోప్రా గురించి ఈ మధ్య కాలంలో రెగ్యులర్‌గా మీడియాలో వార్తలు వస్తున్నాయి. తాజాగా మరోసారి ఈమె గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. ఇంతకు ముందు హాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూ, సిరీస్‌ల్లో నటించిన ప్రియాంక చోప్రా ఇటీవల బాలీవుడ్ సినిమాలకు ఓకే చెప్పింది. కొన్ని సంవత్సరాల తర్వాత ఇండియాలో ప్రియాంక చోప్రా ఎక్కువగా కనిపిస్తుంది అంటూ ఆమె అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఈమె ఒక ఈవెంట్‌లో పాల్గొంది. ఆ సమయంలో ధరించిన ఔట్ ఫిట్ గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. ప్రియాంక చోప్రా అందం గురించి ఎప్పటికప్పుడు మాట్లాడుకోవడం చాలా కామన్ విషయం, అయితే ఈసారి అంతకు మించి అన్నట్లుగా అందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. హాలీవుడ్‌లో ఈ అమ్మడి క్రేజ్‌కి, వరుస ఆఫర్లు దక్కడానికి కారణం ఈమె అందం అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తూ ఉంటారు. వికీపీడియా అనుసారం ప్రియాంక చోప్రా వయసు 43 ఏళ్లు. సాధారణంగా హీరోయిన్స్ మూడు పదుల వయసు దాటిన వెంటనే కనిపించకుండా పోతారు. కానీ ప్రియాంక చోప్రా మాత్రం ఇంకా ఒక వెలుగు వెలుగుతూనే ఉంది. ఆమె తోటి హీరోయిన్స్ చాలా మంది ఇప్పటికే ఆంటీగా, అమ్మగా సినిమాలు చేస్తున్నారు. నాలుగు పదుల వయసు దాటిన తర్వాత కూడా ఇంత అందం ఎలా అంటూ చాలా మంది ఈమెను ప్రశ్నిస్తూ ఉంటారు. ఈ స్థాయి అందం ఎలా సాధ్యం అంటూ అభిమానులతో పాటు అంతా కూడా తెగ కామెంట్ చేస్తూ తాజాగా ఆమె పాల్గొన్న కార్యక్రమానికి చెందిన ఈ ఫోటోలను పోస్ట్ చేస్తున్నారు. ఈ ఫోటోల్లో ఆమెను చూస్తే కచ్చితంగా 30ం వయసు అనుకునే వారు ఎక్కువ మంది ఉంటారు.

# 'స్పిరిట్' సర్‌ప్రైజ్

## సందీప్ గట్టిగానే ప్లాన్ చేశాడే!

వచ్చే ఏడాది భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానున్న సినిమాల్లో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' ఒకటి. సెన్సేషనల్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న సందీప్‌రెడ్డి వంగ ఈ మూవీని అత్యంత భారీ స్థాయిలో తెరపైకి తీసుకొస్తున్నారు. 'యానిమల్' వంటి సంచలన మూవీ తరువాత చేస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ కావడంతో దీనిపై ప్రపంచ వ్యాప్తంగా అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. 'యానిమల్' బ్యూటీ త్రిప్తి దిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది. రాకెట్ స్పీడుతో షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీని 2027, మార్చి 5న భారీ స్థాయిలో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషలతో పాటు చైనా, కొరియా, జపాన్ భాషల్లోనూ రికార్డు స్థాయిలో రిలీజ్ చేయాలని దర్శకుడు సందీప్ రెడ్డి వంగ ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన డైలాగ్ ప్రోమో, ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అయ్యాయి. సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. ఇందులో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా ప్రభాస్ కనిపించనున్న విషయం తెలిసిందే. గత చిత్రాలకు పూర్తి భిన్నంగా నెవర్ బిఫోర్ అనే స్థాయిలో ప్రభాస్ క్యారెక్టర్ ని సందీప్‌రెడ్డి వంగ డిజైన్ చేశాడని ఫస్ట్ లుక్ పోస్టర్‌తోనే క్లారిటీ వచ్చేసింది. ఇందులో హీరోయిన్ త్రిప్తి దిమ్రి డాక్టర్‌గా కనిపించబోతోంది. ఇదిలా ఉంటే ఈ మూవీలోని కీలక పాత్రల్లో బాలీవుడ్ క్రేజీ స్టార్ వివేక్ ఓబెరాయ్‌తో పాటు కొరియన్ నటుడు డాన్ లీ నటిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ప్రకాష్ రాజ్‌తో పాటు కాంచన నటిస్తున్నారని అధికారికంగా బయటికొచ్చినా కీలక పాత్రల్లోని పవర్‌ఫుల్ రోల్స్‌లో వివేక్ ఓబెరాయ్, కొరియన్ స్టార్ డాన్ లీ నటిస్తున్నారని ఇంత వరకు టీమ్ అధికారికంగా ప్రకటించలేదు. తాజాగా శుక్రవారం వివేక్ ఓబెరాయ్ క్యారెక్టర్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ ని దర్శకుడు సందీప్‌రెడ్డి వంగ విడుదల చేసి సర్‌ప్రైజ్ ఇచ్చాడు.






# తాప్సీ మళ్లీ తెలుగులో నటిస్తుందా?

ఒకప్పుడు టాలీవుడ్ పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన హీరోయిన్ తాప్సీ పన్ను ఇప్పుడు యూటర్న్ తీసుకోవడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గతంలో టాలీవుడ్ దర్శకులు తనకు ఇష్టం లేని దుస్తులు వేయించేవారని, గ్లామర్ ను బలవంతంగా చూపించేవారని ఆమె చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెద్ద ఎత్తున విమర్శలకు దారి తీసిన సంగతి తెలిసిందే.

ముఖ్యంగా సౌత్ సినిమాలు నాభి అందాలు ఎక్కువగా చూపిస్తాయని చేసిన కామెంట్స్ అభిమానులను అసహనానికి గురి చేశాయి. ఆ వ్యాఖ్యలతో తెలుగు ప్రేక్షకులు, సినీ ప్రముఖులు ఆమెపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కెరీర్ ప్రారంభించిన పరిశ్రమ గురించి ఇలా మాట్లాడటం పై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోలింగ్ కూడా జరిగింది. అయితే తాజాగా ఆమె యూటర్న్ తీసుకోవడం గమనార్హం. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తాప్సీ మాట్లాడుతూ, "నాకు నటిగా మొదటి అవకాశాలు ఇచ్చింది తెలుగు సినిమా. ఇక్కడే నేను ఎక్కువగా నేర్చుకున్నాను. విభిన్న పాత్రలు చేసే అవకాశం కూడా టాలీవుడ్ వల్ల వచ్చింది. నా కెరీర్ కు స్ట్రాంగ్ ఫౌండేషన్ తెలుగు ఇండస్ట్రీనే" అని చెప్పింది. అంతేకాదు, ఇతర ఇండస్ట్రీల్లో లభించని అభిమానాన్ని కూడా తెలుగులోనే పొందానని పేర్కొంది. ఇదిలా ఉండగా, ఇటీవల విడుదలైన ఆమె తాజా చిత్రం అస్సీ బాక్సాఫీస్ వద్ద అనుకున్న రేంజ్ లో రెస్పాన్స్ అందుకోలేదు. దీంతో ఆమె కెరీర్ పై ప్రభావం చూపిందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దీంతో ఇప్పుడు ఆమె తన గత వ్యాఖ్యలను మార్చుకుంటా టాలీవుడ్ పై ప్రశంసలు కురిపించడం వెనుక అదే కారణమా అన్న చర్చ సాగుతోంది. ప్రస్తుతం ఆమె కామెంట్స్ పై నెటిజన్లు, సినీ ప్రియులు రెస్పాండ్ అవుతున్నారు. నటీనటులు ఎక్కడి నుంచి అవకాశాలు వచ్చాయో గుర్తుంచుకోవడం అవసరమని, కెరీర్ స్టార్టింగ్ లో సహకరించిన ఇండస్ట్రీపై నెగిటివ్ కామెంట్స్ చేస్తే అభిమానుల్లో దూరం పెరుగుతుందని అంటున్నారు. అదే సమయంలో తప్పు సరిదిద్దుకోవడం మంచిదే అని చెబుతున్నారు. మరోవైపు, తెలుగు ప్రేక్షకులు మాత్రం ఆమె మాటల్లో నిజాయితీ ఉందా? లేక జస్ట్ కామెంట్స్ ను ఛేంజ్ చేశారా? అని అడుగుతున్నారు. ఏదేమైనా టాలీవుడ్ ఆమెకు మంచి గుర్తింపు ఇవ్వడం మాత్రం నిజమేనని పలువురు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. తెలుగు మూవీ ఝుమ్మంది నాదంతో హీరోయిన్ గా పరిచయమైన ఆమె.. చివరిగా 2022లో వచ్చిన మిషన్ ఇంపాజిబుల్ లో యాక్ట్ చేశారు. అయితే ఒకప్పుడు విమర్శలు చేసి ఇప్పుడు ప్రశంసలు కురిపించిన తాప్సీ.. ఫ్యూచర్ లో మళ్లీ తెలుగు సినిమాల్లో నటిస్తారా లేదా అన్నది చూడాలి.



ఉద్యోగుల భవిష్యనిధి (PF) ఖాతాలోని సొమ్మును తీసుకోవడం ఇప్పటివరకు కొంత సమయం పట్టే ప్రక్రియ. ఆన్లైన్ క్లెయిమ్ పెట్టడం, ఖ్జ ధృవీకరణ, ఆమోదం వంటి దశలు పూర్తి కావాలి. అయితే చందాదారులకు అత్యవసర సమయంలో తక్షణ నగదు అందేలా చేయాలనే లక్ష్యంతో Employees Provident Fund Organisation (EPFO) కొత్త సదుపాయాన్ని తీసుకురావాలని యోచిస్తోంది. పీఎఫ్ ఖాతాదారులు ఏటీఎంల ద్వారా తమ సొమ్ము లో భాగాన్ని ఉపసంహరించుకునే అవ కాశం కల్పించే విధానంపై చర్చలు కొనసాగుతున్నాయి.







# ఏటీఎం ద్వారా PF ఉపసంహరణ

- బ్యాంక్ లింక్ తప్పనిసరి
- అత్యవసర సమయాల్లో డబ్బు
- లాభమా? నష్టమా?

## అక్టోబర్ తర్వాత పైలట్‌గా ప్రారంభం అయ్యే అవకాశం

ఉద్యోగుల భవిష్యనిధి భారతదేశంలో కోట్లాది ఉద్యోగులకు పదవీవిరమణ భద్రతగా నిలుస్తోంది. ప్రతి నెల ఉద్యోగి, సంస్థ నుంచి జమయ్యే ఈ నిధిని అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించుకునే అవకాశం ఉన్నప్పటికీ, ఉపసంహరణ ప్రక్రియ చాలా కాలంగా క్లిష్టంగానే కొనసాగుతోంది. ఆన్లైన్ క్లెయిమ్, యూనివర్సల్ అకౌంట్ నంబర్ (UAN) యాక్టివేషన్, KYC ధృవీకరణ, సంస్థ ఆమోదం, EPFO ప్రాసెసింగ్ వంటి దశలు పూర్తి కావడానికి రోజులు పట్టే పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో చందాదారులకు తక్షణ నగదు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో EPFO ఏటీఎం ఉపసంహరణ సదుపాయం దిశగా ఆలోచిస్తోంది.

డిజిటల్ బ్యాంకింగ్, ఆధార్ ఆధారిత సేవలు, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ వంటి విధానాలు విస్తరించిన తర్వాత ప్రభుత్వ సేవల్లో "తక్షణ లభ్యత"పై దృష్టి పెరిగింది. బ్యాంక్ ఖాతాల్లో డబ్బు ఉన్నప్పటికీ అవసర సమయంలో PF తీసుకోవడం



యాంసాని శివకుమార్
(ఎడిటర్/జనతాన్యూస్)

ఆలస్యం కావడం కార్మిక సంఘాలు, ఉద్యోగుల నుంచి తరచూ వచ్చిన ఫిర్యాదుల్లో ఒకటి. ముఖ్యంగా ఉద్యోగం కోల్పోవడం, ప్రమాదాలు, వైద్య అత్యవసరాలు, వలస కార్మికుల పరిస్థితుల్లో PF డబ్బు అత్యవసర జీవనాధారంగా మారుతుంది. కానీ క్లెయిమ్ సెటిల్‌మెంట్ ఆలస్యం వల్ల ఉద్యోగులు అప్పులు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

దేశవ్యాప్తంగా PF ఖాతాదారుల సంఖ్య భారీగా పెరగడం కూడా మరో కారణం. లక్షలాది క్లెయిమ్‌లు ప్రతినెల ప్రాసెస్ చేయాల్సి రావడంతో EPFO వ్యవస్థపై ఒత్తిడి పెరిగింది. ఈ ప్రాసెస్‌ను సరళీకరించేందుకు గతంలో ఆన్లైన్ క్లెయిమ్, ఆటో సెటిల్‌మెంట్, ఖాాచీ పోర్టల్, మొబైల్ సేవలు వంటి సంస్కరణలు చేపట్టింది. ఇప్పుడు తదుపరి దశగా "డైరెక్ట్ విత్‌డ్రా యాక్సెస్"పై దృష్టి పెట్టింది.

బ్యాంకింగ్ రంగంలో ఇప్పటికే డెబిట్ కార్డు, ఆధార్ ఎనేబుల్ పేమెంట్ సిస్టమ్ (AEPS), మైక్రో ఏటీఎంల ద్వారా నగదు ఉపసంహరణ సౌకర్యాలు విస్తృతంగా అమలులో ఉన్నాయి. ఇదే నమూనాను PF ఉపసంహరణకు అనుసంధానం చేయాలనే ఆలోచన నుంచే ఏటీఎం PF విత్‌డ్రా ప్రతిపాదన వచ్చింది. అంటే PF ఖాతాను బ్యాంకింగ్ నెట్‌వర్క్‌తో సమగ్రంగా కలిపి, అర్హత ఉన్న మొత్తాన్ని ఏటీఎంల ద్వారా పొందే విధానం.

### ఉద్యోగులకు లాభాలేమిటి?

ఈ సదుపాయం వల్ల అత్యవసర సమయంలో ఉద్యోగులకు ఉపశమనం లభించొచ్చు. క్లెయిమ్ ప్రాసెస్ కోసం వేచి ఉండాల్సిన సమయం తగ్గే అవకాశం ఉంది. గ్రామీణ లేదా వలస కార్మికులకు సులభతరం అవుతుంది. చిన్న మొత్తాలను త్వరగా తీసుకునే అవకాశం ఉంటుంది. వైద్య, కుటుంబ అవసరాలకు తక్షణ నగదు అందే అవకాశం ఉంది. బ్యాంక్ లేదా EPFO కార్యాలయాలకు వెళ్లకుండా ఏటీఎంల ద్వారా డబ్బు పొందే వీలుంటుంది.

### ఉన్న ఆందోళనలు ఏమిటి?

PF అనేది పదవీవిరమణ భద్రత కోసం ఉద్దేశించిన దీర్ఘకాలిక పొదుపు. ఏటీఎం సౌకర్యం వల్ల తరచూ డబ్బు తీసుకునే అలవాటు పెరిగితే వృద్ధాప్యంలో నిధి తగ్గిపోతుందనే ఆందోళన నిపుణుల్లో ఉంది. చిన్న అవసరాలకు ఖాఖీ వినియోగం పెరిగి, రిటైర్మెంట్ సొమ్ము తగ్గే ప్రమాదం ఉంది. కార్డు లేదా ఖాూ మోసాల అవకాశాలపై కూడా జాగ్రత్తలు అవసరం. కాబట్టి ఈ సదుపాయాన్ని అత్యవసరాలకు మాత్రమే వినియోగించాలని సూచిస్తున్నారు.

### ఎప్పుడు ప్రారంభం?

ఈ సౌకర్యంపై సాంకేతిక, భద్రతా అంశాలపై చర్చించేందుకు EPFO అక్టోబర్ రెండో వారంలో సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం. పైలట్ ప్రాజెక్టు విజయవంతమైతే దేశవ్యాప్తంగా అమలు చేసే అవకాశముంది. సాంకేతిక, భద్రతా అంశాలపై అధికారులు చర్చలు కొనసాగిస్తున్నారు. వచ్చే ఏడాది ప్రారంభంలో పైలట్‌గా అమలు చేసి, తర్వాత దేశవ్యాప్తంగా విస్తరించే యోచనలో ఉన్నట్లు సమాచారం.

### UPI నుంచి PF ఉపసంహరణ

జ్రూఖీూ 3.0 కొత్త వెర్షన్‌లో ఏటీఎంతో పాటు UPI ద్వారా ఉపసంహరణ సదుపాయంపై కూడా పరిశీలన జరుగుతున్నట్లు సమాచారం. దీర్ఘ ప్రక్రియ లేకుండా తమ డబ్బులను వేగంగా పొందేందుకు ఈ విధానం ఉపయోగపడొచ్చు.

### ఆన్‌లైన్ ద్వారానే క్లెయిమ్స్, సవరణలు

ఉద్యోగులు తమ PF క్లెయిమ్స్, సవరణల కోసం ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకోవచ్చు. ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఖాూ ఆధారంగా PF ఖాతా వివరాలను సవరించుకోవచ్చు. క్లెయిమ్ స్టేటస్‌ను సులభంగా ట్రాక్ చేసే అవకాశం ఉంటుంది.

### వినియోగదారులకు అనుకూల సేవలు

EPFO 3.0 కొత్త వెర్షన్ ద్వారా ఉద్యోగులకు మరింత మెరుగైన డిజిటల్ సేవలు అందించనున్నారు. కొత్త ఫీచర్లతో PF ఖాతా స్టేటస్, కాంట్రిబ్యూషన్ వివరాలను సులభంగా ట్రాక్ చేయవచ్చు. చందాదారు మరణించిన సందర్భంలో క్లెయిమ్ పరిష్కార ప్రక్రియను సులభతరం చేసే చర్యలు కూడా చేపడుతున్నారు. వేగంగా క్లెయిమ్ సెటిల్‌మెంట్, మైనర్లకు పింఛను చెల్లింపుల ప్రక్రియ సరళీకరణ వంటి నిర్ణయాలు తీసుకున్నట్లు EPFO ఇటీవల వెల్లడించింది.



### ఈ కొత్త విధానం ఎలా పనిచేస్తుంది?




కొత్త వ్యవస్థలో PF ఖాతాను బ్యాంక్ ఖాతాతో పూర్తిగా అనుసంధానం చేయనున్నారు. అర్హత ఉన్న సభ్యులకు డెబిట్ కార్డు లేదా ఆధార్ ఆధారిత ధృవీకరణ ద్వారా ఏటీఎంలలో ఉపసంహరణ అవకాశం ఉండొచ్చు.

- బ్యాంక్ ఖాతా లింక్ తప్పనిసరి
- KYC పూర్తి ఉండాలి
- ఉపసంహరణకు OTP లేదా బయోమెట్రిక్ ధృవీకరణ

పరిమితి మేరకు మాత్రమే డబ్బు

అంటే సేవింగ్స్ ఖాతా మాదిరిగా మొత్తంఖాఖీ సొమ్మును ఎప్పుడైనా తీసుకునే అవకాశం ఉండదు.

### ఏ సందర్భాల్లో డబ్బు తీసుకోవచ్చు?



ప్రస్తుతం అమల్లో ఉన్న PF ఉపసంహరణ నియమాలే కొనసాగనున్నాయి. ఉదాహరణకు:

- **ఉద్యోగం కోల్పోవడం లేదా నిరుద్యోగం**
- **తీవ్రమైన వైద్య అవసరాలు**
- **గృహ కొనుగోలు/నిర్మాణం**
- **వివాహం లేదా విద్య ఖర్చులు**

ఏటీఎం సదుపాయం వచ్చినా ప్రస్తుత అర్హత ప్రమాణాలే కొనసాగనున్నాయి. అంటే "అత్యవసర అవసరం ० అర్హత" ఉన్నప్పుడు మాత్రమే ఉపసంహరణ.

---

## ౯౦ శాతం పడిపోయిన ఆ షేర్ ధర..

**గత కొంత కాలంగా** ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందించిన స్టాక్స్‌లో ప్రముఖ బ్రోకరేజీ ప్లాట్‌ఫామ్ అయిన ఏంజెల్ వన్ లిమిటెడ్ కూడా ఉంది. స్థిరంగా రిటర్న్స్ అందిస్తూ వచ్చింది. అయితే ఇప్పుడు ఫిబ్రవరి 26న మాత్రం ఈ స్టాక్ ధర.. అంతకుముందు రోజుతో (ఫిబ్రవరి 25) పోలిస్తే ఏకంగా 90 శాతం తగ్గినట్లు చూయిస్తోంది. పలు ట్రేడింగ్ యాప్స్ సహా గూగుల్‌లో సర్చ్ చేసినా 90 శాతం వరకు పతనమైనట్లు చూయిస్తుండటంతో ఇందులో ఇన్వెస్ట్ చేసిన షేర్ హోల్డర్లు.. రెగ్యులర్‌గా స్టాక్ మార్కెట్లను అబ్జర్వ్ చేసే ట్రేడర్లు కూడా ఆందోళనకు గురవుతున్నారు. అసలేమైందో తెలియక తలలు పట్టుకుంటున్నారు. కానీ వాస్తవం ఏంటంటే.. స్టాక్ ధర పడిపోయిన మాట వాస్తవమే కానీ.. దీని వల్ల ఇన్వెస్టర్లకు పెద్దగా ఇబ్బంది ఉండదు. ఇది సాంకేతిక సర్దుబాటు వల్ల.. స్టాక్ స్ప్లిట్ కారణంగా జరిగిందని



తెలుసుకోవాలి.

ఏంజెల్ వన్ లిమిటెడ్ 2026, జనవరి 15న ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం ఫలితాల్ని ప్రకటించింది. అదే సమయంలో ఈ కంపెనీ స్టాక్ స్ప్లిట్ ప్రకటించింది. 1:10 రేషియోలో స్టాక్ స్ప్లిట్ ప్రకటించగా.. దానికి రికార్డు తేదీ ఫిబ్రవరి 26 గా ఉంది. దీంతో ఇవాళ దానికి అనుగుణంగా ధర సర్దుబాటు అయింది. అంటే ఫిబ్రవరి 26 లోపు షేర్లు కొనుగోలు చేసిన వారికి ఈ స్టాక్ స్ప్లిట్ వర్తిస్తుంది.

## ఆ కంపెనీ ఉద్యోగులకు రూ. 238 కోట్ల బోనస్..

**చాలా కార్పొరేట్ కంపెనీలు** తమ ఉద్యోగులకు పనితీరుకు తగ్గట్లుగా పండగలు లేదా ప్రత్యేక సందర్భాల్లో లేదా ఏటా ఒకసారి బోనస్ ఆఫర్ చేస్తుంటాయి. చాలా వరకు ఇది ఒక నెల, లేదా 2 నెలలు బోనస్ అందిస్తుంటాయి. కానీ చైనాకు చెందిన క్రేన్ తయారీ సంస్థ హెనాన్ క్వాంగ్‌షాన్.. రికార్డు స్థాయిలో ఉద్యోగులకు రూ. 238 కోట్ల వరకు బోనస్ పంపిణీ చేసి వార్తల్లో నిలిచింది.

చైనాకు చెందిన ఒక కంపెనీ, దానికి బాస్ ఒక్కసారిగా వార్తల్లోకి ఎక్కారు. ఉద్యోగులకు రికార్డు స్థాయిలో 180 మిలియన్ యువాన్లు (26 మిలియన్ డాలర్లు) ఇయర్ ఎండ్ బోనస్ రూపంలో పంపిణీ చేయడం విశేషం. భారత కరెన్సీలో చూస్తే ఇది సుమారు రూ. 238 కోట్లకు పైగానే ఉంటుంది. కంపెనీ తన మొత్తం లాభాల్లో మెజార్టీ భాగం ఉద్యోగులకు బోనస్‌గానే కేటాయించడం విశేషం. కంపెనీ లాభాలు 270 మిలియన్ యువాన్లుగా ఉండగా.. దాదాపు 70




శాతం వరకు ఉద్యోగులకే పంచిపెట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ రిపోర్ట్ ప్రకారం.. చైనాకు చెందిన హెనాన్ క్వాంగ్‌షాన్ క్రేన్ కంపెనీ లిమిటెడ్ అనే మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ ఫిబ్రవరి 13న యాన్యువల్ గాలా నిర్వహించింది. అక్కడ ఒక టేబుల్‌పై సుమారు 60 మిలియన్ యువాన్లు.. భారత కరెన్సీలో సుమారు రూ. 80 కోట్ల వరకు ఒక టేబుల్‌పై ఉంచి ఉద్యోగులకు ఒక పోటీ పెట్టి మరీ ప్రోత్సాహకాల్ని అందించిందని తెలుస్తోంది. అక్కడే ఉద్యోగులకు బోనస్ అందించింది.

ఆ యాన్యువల్ గాలా ఈవెంట్‌లో సుమారు 7 వేల మంది వరకు ఉద్యోగులు పాల్గొన్నట్లు సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ నివేదించింది. అక్కడ సదరు సంస్థలో పనిచేసే సిబ్బందిని స్టేజీ పైకి పిలిచి టేబుల్‌పై ఉన్న డబ్బును నిర్దిష్ట సమయంలో (సుమారు 15 నిమిషాలు) ఎంత లెక్కబెడితే అంత తీసుకెళ్లొచ్చని పేర్కొంది. ఇంకొందరికి ఇతర యాక్టివిటీలు నిర్వహించి బోనస్ ఇచ్చింది. దీంతో ఒక్కో ఉద్యోగి

## కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా చిత్రా మిశ్రా బాధ్యతల స్వీకారం



కరీంనగర్, ఫిబ్రవరి 27, 2026: కరీంనగర్ జిల్లా నూతన కలెక్టర్‌గా చిత్రా మిశ్రా శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్ తదితర జిల్లా అధికారులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రాకు అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులకు అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో బంగారు పతకాలు



కరీంనగర్, ఫిబ్రవరి 26: కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు ఎస్ఓఎఫ్ (రూఖీ) నిర్వహించిన అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గణిత శాస్త్రంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విశ్లేషణాత్మక అవగాహన పెంపొందించుకుంటే పోటీ పరీక్షల్లో విజయం సులభమవుతుందని తెలిపారు. గణితంపై పట్టు సాధించేందుకు వివిధ స్థాయిల్లో పోటీ పరీక్షలు నిర్వహిస్తూ, ప్రతిభావంతులైన విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ ఒలింపియాడ్‌లకు ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. సమగ్ర శిక్షణతో విద్యార్థులు ప్రశంసనీయ విజయాలు సాధిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

**విజేతల వివరాలు:**

3వ తరగతి: వశ్విత అక్షయ 4వ తరగతి: ఎస్. అయాన్, జతిన్ సిద్ధార్థ, వి. తేజస్
5వ తరగతి: పి. మయాంక్ రెడ్డి, పి. రిత్విక్ రెడ్డి, పి. సాద్విని
6వ తరగతి: బి. కార్తికేయ గౌడ్, కే. క్రిసిక్ ప్రిన్స్, కే. సమర్థ్
7వ తరగతి: బి. స్నితిక్, జి. సాయి ప్రణవి, జి. సహాన్స్

విజేతలకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## చిన్నారి మౌనికపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**రజక సంఘం జిల్లా అధ్యక్షుడు జంగాపల్లి ఐలయ్య**



హుస్నాబాద్,జనత న్యూస్: చిన్నారి మౌనికపై అమానుషంగా దాడి చేసిన నిందితులను గుర్తించి, వారిని కఠినంగా శిక్షించాలని జిల్లా రజక సంఘం అధ్యక్షుడు జంగాపల్లి ఐలయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ నిరసన ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ.. సమాజంలో రజకులపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని, చిన్నారిపై దాడికి పాల్పడిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల రజక నాయకులు పున్న సారయ్య, బీసీ సంఘాల నాయకులు మేకల వీరన్న యాదవ్, పిడిశెట్టి రాజు, సమ్మయ్యలు పాల్గొని సంఘీభావం తెలిపారు.అలాగే హుస్నాబాద్ పట్టణ రజక యూత్ అధ్యక్షుడు పున్న రవీందర్, ప్రధాన కార్యదర్శి పున్న రమేష్ ,ఉపాధ్యక్షుడు బస్వారాజు రాజు, కోశాధికారి పున్న రమేష్ (డిష్), ప్రచార కార్యదర్శి ఉప్పారపెల్లి రాజేష్, సహాయ కార్యదర్శులు పున్న చందు, బస్వారాజు నాగరాజు,కార్యవర్గ సభ్యులు సంఘ అంజి, గంపల రమేష్, గూడెపు సురేష్, వారికోలు అజయ్, సంగ రాకేష్, మిత్ర శంకర్, పెద్ద సంఖ్యలో రజక సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## గాగిరెడ్డిపల్లెలో ప్రోటీన్ డే




చిగురుమామిడి, జనత న్యూస్:మండలంలోని గాగిరెడ్డిపల్లెలో ఐబీ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం 'ప్రోటీన్ డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. సంస్థ ఎండీ బహదూర్ అలీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా 2,500 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.చికెన్‌లో అధిక ప్రోటీన్ లభిస్తుందని, ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సన్నిల కవిత వెంకటేశం, సిద్దిపేట బ్రాంచ్ మేనేజర్ దయానందరెడ్డి, లైన్ సూపర్‌వైజర్ పవన్‌కుమార్, ఉపసర్పంచ్, మహిళా సంఘం సభ్యులు, రైతులు గందే సంతోష్, గందె కొమురయ్య, పవన్‌కుమార్, హరీష్, సాయికృష్ణ, గట్టు కృష్ణస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతం పై స్వామి ఆశీర్వాదం ఉండాలి

### ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా నల్లగొండ నరసింహ స్వామిని దర్శించుకున్న మంత్రి పొన్నం





తిమ్మాపూర్, జనతా న్యూస్ : ప్రజా పాలనలో ప్రజల పైన, ఇక్కడి ప్రాంతం పైన నల్లగొండ నరసింహస్వామి, దేవతల ఆశీర్వాదం ఉండాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని శ్రీ సీతారామ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారిని రాష్ట్ర రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ, ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ కమిటీతో పాటు గ్రామ సర్పంచ్ మంత్రిని సన్మానించి ఆలయంలోనికి ఆహ్వానించారు. శ్రీ సీతారామ స్వామివారి కల్యాణ వేడుకలో స్వామి పల్లకి సేవలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకోగా అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదం అందించారు. తర్వాత మంత్రి మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాంతం ప్రజల పైన స్వామివారి ఆశీర్వాదం ఉండాలని సమృద్ధిగా వర్షాలు పడాలని, ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చెందాలని, ఇక్కడి ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు నల్లగొండ ఆలయ అభివృద్ధి కోసం నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ఎమ్మెల్యే తో కలిసి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. అసంపూర్తిగా ఉన్న కళ్యాణ మండప పనులు పూర్తి చేసే బాధ్యత తనదేనని తెలిపారు.

ఆలయ భూములు అన్ని అన్యాక్రాంతం అయ్యాయని, వెంటనే సర్వే చేయించి హద్దులు నిర్ణయించి కమిటీకి అప్పజెప్పాలని తాసిల్దారును మంత్రి ఆదేశించారు. జిల్లాలోని అన్ని దేవతల ఆశీర్వాదం జిల్లా ప్రజల పైన, ప్రాంతం పైన ఉండాలని, ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. రైతాంగం సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండారిపల్లి లక్ష్మణ్ ఆలయ ఈవో అనిల్ కుమార్ సర్పంచులు జింక మారుతి, గాండ్ల శ్రీనివాస్, నాయకులు ఎస్ఎల్ గౌడ్, బండారి రమేష్, అనిల్, మార్క మొండయ్య, జనార్దన్ రెడ్డి, నరసయ్య, లక్ష్మీరాజం, రావుల శ్రీనివాస్ గౌడ్, కిరణ్, పాల్గొన్నారు.

## నల్లగొండలో ఘనంగా సీతారాముల కళ్యాణం

తిమ్మాపూర్, జనతా న్యూస్ : తిమ్మాపూర్ మండలం నల్లగొండలోని శ్రీ సీతారామ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం సాయంత్రం జరిగిన కళ్యాణ వేడుకకు గ్రామ సర్పంచ్ జింక మారుతి ఇంటినుండి సర్పంచ్, ఆలయ కమిటీ చైర్మన్ బండారిపల్లి లక్ష్మణ్ తో పాటు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు, మంచి ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కళ్యాణ వేడుకలో కన్యాదాతలుగా సర్పంచ్ , ఆలయ కమిటీ చైర్మన్,సభ్యులు ఈవో అనిల్ కుమార్ కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. ఆలయ అర్చకుల మంత్రోచ్ఛరనల మధ్య కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో నల్లగొండ తో పాటు మక్తపల్లె బాలయ్య పల్లె గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణశీను తిలకించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



## కోరుట్ల లో అరైవ్ ఆలైవ్ కార్యక్రమం

**డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించాలి,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్...**




కోరుట్ల, జనతా న్యూస్ : వాహనాలు నడిపే ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ రోడ్డుపై తమ వాహనాలను జాగ్రత్తగా నడపాలని తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ, ముఖ్యంగా హెవీ వాహనాల డ్రైవర్లు తమ వాహనాల మధ్య నిర్దిష్ట దూరాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన "అరైవ్ ఆలైవ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ అశోక్ కుమార్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా "సఫర్ రోడ్ తెలంగాణ" అనే ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశ విజయవంతంగా పూర్తి కాగా, రెండో దశను ఈ నెల 22 నుండి 28 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని ప్రజల్లో అలవర్చడం, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలకు అనేక కారణాలు ఉన్నప్పటికీ, చూపు లోపం కూడా ప్రధాన కారణమని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా రాత్రివేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు, దీర్ఘదూర ప్రయాణాలు చేసే లారీ మరియు బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. స్పష్టమైన చూపు లేకపోతే ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు సైన్ బోర్డులు, ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. అందువల్ల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించారు. అవసరమైన డ్రైవర్లకు తగిన సూచనలు అందించడంతో పాటు చూపు సమస్యలు ఉన్న వారికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. అవసరమైన మందులు కూడా అందజేసి, తదుపరి చికిత్స కోసం సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేసే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో డీఎస్పీ రాములు, మున్సిపల్ చైర్మన్ వసంత గంగాధర్, వైస్ చైర్మన్ షాహెద్, సీఐ సురేష్, ఎస్ఐ చిరంజీవి, డాక్టర్లు సంపత్ కుమార్, సుమన్, సమీర్, జీవన్ రెడ్డి (లయన్స్ క్లబ్ అధ్యక్షులు), పోలీసు సిబ్బంది మరియు సుమారు 200 మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

## కౌమార విద్యపై ఉపాధ్యాయులకు శిక్షణ

**విద్యార్థులకు పోస్టర్ మేళా**



కరీంనగర్, ఫిబ్రవరి 27: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో జిల్లా స్థాయిలో కౌమార విద్యపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం, విద్యార్థులకు పోస్టర్ మేళా పోటీలు శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించారు. జిల్లాలోని 63 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 4 కేజీబీవీలు, 5 మోడల్ స్కూల్స్, 8 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కౌమార దశలో బాలబాలికలకు కలిగే శారీరక, మానసిక, భావోద్వేగ, సామాజిక మార్పులపై అవగాహన కల్పించారు. ఈ దశలో అవసరమైన జీవన నైపుణ్యాలపై కూడా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ సుధ హెచ్ఐవి, ఆర్టీఐ, ఎస్టీఐ వంటి సంక్రమిత వ్యాధులు, మాదకద్రవ్యాల దుర్వినియోగం, లైంగిక వేధింపుల నివారణ, వ్యక్తిగత ఆరోగ్యం, పరిశుభ్రత అంశాలపై వివరణ ఇచ్చారు. భావవ్యక్తీకరణ ద్వారా ఆరోగ్యకరమైన సంబంధాలు ఏర్పరచుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. తదనంతరం విద్యార్థులకు పోస్టర్ మేళా నిర్వహించి విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు. పోస్టర్ మేళాలో కేజీబీవీ సైదాపూర్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థిని సిరి ప్రథమ బహుమతి, కరీంనగర్ ఓల్డ్ హైస్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి అక్షయ్ ద్వితీయ బహుమతి సాధించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధ (అడిషనల్ డీఎంహెచ్ఓ), విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ కోఆర్డినేటర్ కె. అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 7, 36 డివిజన్లలో మేయర్ కొలగాని శ్రీనివాస్ పర్యటన

## పారిశుధ్య పనులపై కఠిన ఆదేశాలు.. పార్కులు, డ్రైనేజీల పరిశీలన



కరీంనగర్, ఫిబ్రవరి 27: నగర పరిసరాలను పరిశుభ్రంగా మార్చి పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అధికారులకు, కార్మికులకు ఆదేశించారు. నగరపాలక సంస్థ పారిశుధ్య కార్యక్రమాల భాగంగా శుక్రవారం ఉదయం 7వ, 36వ డివిజన్లలో ఆయన పర్యటించారు. మొదట 36వ డివిజన్‌లో కార్పొరేటర్ తోట అనిల్‌తో కలిసి మారుతి నగర్ జెండా చౌరస్తా వద్ద పారిశుధ్య కార్మికుల హాజరు రికార్డులను తనిఖీ చేశారు. పనుల పురోగతి, నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్మికుల సమస్యలను స్వయంగా విని, అవసరమైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తరువాత 7వ డివిజన్ హౌజింగ్ బోర్డు కాలనీలో కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్‌తో కలిసి పాదయాత్ర చేపట్టి పారిశుధ్య పనులను పరిశీలించారు. కాలనీల్లో చెత్త సేకరణ, స్వచ్ఛ్ ఆటోల నిర్వహణ, సెగ్రిగేషన్ ప్రక్రియపై సూచనలు చేశారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని జవానులకు ఆదేశించారు. డీఆర్‌సీసీలు, డంప్ యార్డులకు చెత్తను సమయానికి తరలించాలని తెలిపారు. పార్కులను సందర్శించి వాకర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్కుల్లో పరిశుభ్రత, నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, ఓపెన్ డ్రైనేజీల్లో సిల్ట్, చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా కల్వర్టులు, జంక్షన్ల వద్ద ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పారిశుధ్య కార్మికులు విధుల్లో భద్రతా ప్రమాణాలు పాటిస్తూ గ్లౌజులు, బూట్లు, ఏప్రాన్‌లు ధరించాలని, తెల్లవారుజామున పనుల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని మేయర్ తెలిపారు. ప్రజల ఫిర్యాదులకు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట అనిల్, ఆకుల నందిని ఉదయ్, ఎంహెచ్ఓ సుమన్, సానిటేషన్ సూపర్‌వైజర్ శ్యామ్‌రాజ్, ఎస్సై శ్రీధర్, జవానులు, మాజీ కార్పొరేటర్ ఆకుల పద్మప్రకాష్ పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో 'శుక్రవారం సభ' నిర్వహణ



కరీంనగర్, ఫిబ్రవరి 27: మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని సవార్ణ స్ట్రీట్ సెక్టార్, కార్ఖానా గడ్డ 3వ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం 'శుక్రవారం సభ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 30వ డివిజన్ కార్పొరేటర్ కళ్లపల్లి శారదా బాలరాజు, సీడీపీఓ సబిత, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (ఇవీఎూ) వెంకటరమణ హాజరై మాట్లాడారు. మహిళలు తమ సమస్యలను శుక్రవారం సభలో నేరుగా వినిపించుకోవచ్చని, ప్రతి గర్భిణీ, బాలింత తప్పనిసరిగా ఈ సభలకు హాజరుకావాలని సూచించారు. సభల ద్వారా పలు అంశాలపై చర్చించుకోవడం వల్ల మహిళల్లో అవగాహనతో పాటు మానసిక ఉత్తేజం కలుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక విద్యతో పాటు పిల్లల సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి కేంద్రంలో 'షుగర్ బోర్డు' ఏర్పాటు చేసి, అధిక చక్కెర తీసుకోవడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. డీఎంహెచ్ఓ వెంకటరమణ మాట్లాడుతూ 'ఆరోగ్య మహిళ' కార్యక్రమం ద్వారా జిల్లాలో మహిళలకు సుమారు 50 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ ఆసుపత్రులు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉందని చెప్పారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమం ముగింపులో శ్రీమంతం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సబిత, డీఎంహెచ్ఓ వెంకటరమణ, కార్పొరేటర్ కళ్లపల్లి శారదా బాలరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ చారి, చింతల వెంకటయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి, డీసీపీఓ పర్వీన్, బీసీ సతీష్, మెడికల్ ఆఫీసర్ లావణ్య, పీ అండ్ జీ ప్రతినిధి రాజేందర్, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, ఆశా, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



## ఇండ్లు కట్టడంలో మోదీ పోటీ పడుతుంటే...

# కూల్చడంలో కాంగ్రెస్ పోటీ: బండి సంజయ్

## 51వ డివిజన్‌లో రూ.16 లక్షల అభివృద్ధి పనుల ప్రారంభం

కరీంనగర్, ఫిబ్రవరి 27: ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దేశవ్యాప్తంగా కోట్లాది పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తుంటే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చడంలో పోటీ పడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు మారకపోతే ప్రజలే గట్టి సమాధానం ఇస్తారని హెచ్చరించారు. శుక్రవారం కరీంనగర్ నగరంలోని 51వ డివిజన్‌లో రూ.16 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పేదలు నానా కష్టాలు పడి అప్పోసప్పో చేసి కట్టుకున్న చిన్న ఇళ్లను కూల్చడం అన్యాయమని అన్నారు. ఇల్లు కట్టేటప్పుడు అధికారులు అభ్యంతరం చెప్పకుండా, ఇప్పుడు కూల్చివేయడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు. వెంటనే కూల్చివేతలను నిలిపివేయాలని, లేనిపక్షంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. 51వ డివిజన్‌లో వర్షాకాలంలో నీటి సమస్యలు తలెత్తుతున్నాయని, వాటి నివారణ కోసం డ్రైనేజీ పనులు ప్రారంభించామని తెలిపారు. కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కొనసాగిస్తానని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల కోసం కూడా ఒత్తిడి తెస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తే కరీంనగర్‌ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 'రైతు భరోసా' హామీ అమలు చేయలేదని బండి సంజయ్ ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల అనంతరం రైతు భరోసా జమ చేస్తామని సీఎం ప్రకటించారని, ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని అన్నారు. మూడు విడతలుగా కలిపి సుమారు రూ.27 వేల కోట్లు రైతులకు బకాయి ఉన్నాయని పేర్కొన్నారు. తక్షణమే రైతు భరోసా చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఇప్పటికే ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు తెలిపారు. డబ్బులు విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించిన ఆయన, ప్రజలు రాబోయే ఎన్నికల్లో సరైన తీర్పు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు పైకి విభేదాలు చూపుతున్నప్పటికీ వాస్తవానికి కలిసే పనిచేస్తున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ముందుకు రావాలని, అవసరమైతే కేంద్రం చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ భండారి వేణు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ అన్ని తరాలకు ఆదర్శం: బండి సంజయ్

## బంజారాల అభ్యున్నతికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు

కరీంనగర్, ఫిబ్రవరి 27: సనాతన ధర్మ రక్షకుడిగా, హిందూ సమాజానికి ఆరాధ్య దైవంగా శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అన్ని తరాలకు ఆదర్శప్రాయుడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని ఆయన ప్రసంగించారు. సేవాలాల్ మహారాజ్ ఆలోచనలు సమాజ ఐక్యత, ధర్మ పరిరక్షణకు మార్గదర్శకమని తెలిపారు. గిరిజన తండాల్లో పాదయాత్ర సమయంలో ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకున్నానని పేర్కొన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం బంజారాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. మహారాష్ట్రలో సేవాలాల్ మహారాజ్ దేవాలయం నిర్మాణం, తెలంగాణలో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటుకు బడ్జెట్ కేటాయింపు వంటి చర్యలను ప్రస్తావించారు. గిరిజనులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో తండాలను పంచాయతీలుగా మార్చినా, మౌలిక వసతుల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం జరిగిందని విమర్శించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో గిరిజన తండాల్లో బోర్లు వేయించి తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు చెప్పారు. బంజారా సమాజం జాగృతం కావాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, మత మార్పిడి ప్రయత్నాలను అప్రమత్తంగా ఎదుర్కోవాలని సూచించారు. లవ్ జిహాద్ పేరుతో జరుగుతున్న చర్యలపై హిందూ యువత అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమాజంలో సంస్కారం, విద్యతో పాటు విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్‌తో పాటు గుగులోతు తిరుపతి నాయక్, భూక్య తిరుపతి నాయక్, రాజు నాయక్, రాందాస్ నాయక్, భీమా సాహెబ్, లావుడియా కిషన్ నాయక్, శ్రావణ్ నాయక్, ధరావత్ తిరుపతి నాయక్, శ్రీకాంత్ నాయక్, లక్ష్మణ్ నాయక్, సదానందం నాయక్, రాజన్న నాయక్, రైనా నాయక్, సంతోష్ నాయక్, దస్మి బాయ్, భాస్కర్ నాయక్, బిచ్చ నాయక్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

# సంత్ రవిదాస్ సామాజిక సమానత్వానికి ప్రతీక: నాయకులు



కరీంనగర్, ఫిబ్రవరి 26: సంత్ రవిదాస్ 15--16వ శతాబ్దపు గొప్ప భక్తి ఉద్యమ కవి, ఆధ్యాత్మికవేత్త, సామాజిక సంస్కర్తగా నిలిచారని సామాజిక సమరసత తెలంగాణ ప్రాంత బాధ్యులు పుల్లూరి రామారావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రమేష్ రెడ్డి పేర్కొన్నారు. సంత్ రవిదాస్ 650వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం కరీంనగర్‌లో సమరసతామూర్తుల క్యాలెండర్ ఆవిష్కరణతో పాటు సంత్ రవిదాస్ జీవిత విశేషాలపై పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ కాశీలో చర్మకారుల కుటుంబంలో జన్మించిన సంత్ రవిదాస్ కుల, మత, లింగ వివక్షలకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని అన్నారు. భక్తి గీతాలు, అద్వైత బోధనల ద్వారా భగవంతుడు ఒక్కడే, మనుషులందరూ సమానమనే సందేశాన్ని ఆయన ఇచ్చారని తెలిపారు. సంత్ రవిదాస్ రచించిన భజనలు, శ్లోకాలు సిక్కుల పవిత్ర గ్రంథం 'గురు గ్రంథ్ సాహిబ్'లో చోటు చేసుకున్నాయని వివరించారు. భక్తితోనే దేవుణ్ణి చేరుకోవచ్చని, మనలోనే దేవుడు ఉన్నాడనే ఆధ్యాత్మిక సందేశాన్ని ఆయన ప్రసారం చేశారని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మాఘ పౌర్ణమి రోజున సంత్ రవిదాస్ జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయన బోధనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు రమేష్ రెడ్డి, తెలంగాణ ప్రాంత బాధ్యులు పుల్లూరి రామారావు, పురుషోత్తం, దావు సంతోష్ కుమార్, చంద్రగిరి సత్తయ్య, దొంతుల మల్లేశం, దొంతుల శ్రీనివాస్, దేవరకొండ సునీల్, సుందరగిరి సందీప్, దేవరకొండ నరేష్ బాబు, దేవరకొండ చంద్రమోహన్, అలిసేరి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
శనివారం 28 ఫిబ్రవరి 2026


# భారత్-వెస్టిండీస్ మ్యాచ్ వర్షం వల్ల రద్దయితే ఏం జరుగుతుంది?

**ఈడెన్ గార్డెన్స్‌లో భారత్-వెస్టిండీస్ మధ్య వర్చువల్ క్వార్టర్ ఫైనల్**

**గెలిచిన జట్టు నేరుగా సెమీఫైనల్‌కు!**

**వర్షంతో మ్యాచ్ రద్దయితే నెట్ రన్‌రేట్ ఆధారంగా వెస్టిండీస్ ముందంజ**

**అప్పుడు భారత్ టోర్నీ నుంచి ఔట్**



కోల్‌కతాలో వర్ష సూచన లేకపోవడం టీమిండియాకు ఊరట

డిఫెండింగ్ ఛాంపియన్ భారత్, టీ20 ప్రపంచకప్‌లో అత్యంత కీలకమైన సమరానికి సిద్ధమైంది. ఆదివారం కోల్‌కతాలోని చారిత్రాత్మక ఈడెన్ గార్డెన్స్ వేదికగా వెస్టిండీస్‌తో వర్చువల్ క్వార్టర్ ఫైనల్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. గ్రూప్-నూ నుంచి ఇప్పటికే దక్షిణాఫ్రికా సెమీస్ బెర్త్‌ను ఖాయం చేసుకోగా, రెండో స్థానం కోసం ఈ రెండు జట్లు తలపడనున్నాయి. దీంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే, ఈ మ్యాచ్ ఫలితం కన్నా వాతావరణమే భారత జట్టును, అభిమానులను ఎక్కువగా ఆందోళనకు గురిచేస్తోంది. ఒకవేళ వర్షం లేదా ఇతర కారణాలతో మ్యాచ్ రద్దయితే, ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయిస్తారు. ఈ మ్యాచ్‌కు రిజర్వ్ డే సౌకర్యం కూడా లేదు. అలాంటప్పుడు రెండు జట్ల పాయింట్లు సమానమవుతాయి. నిబంధనల ప్రకారం, అప్పుడు నెట్ రన్‌రేట్ ఆధారంగా సెమీస్ బెర్త్‌ను నిర్ణయిస్తారు. ఈ సమీకరణంలో వెస్టిండీస్ స్పష్టమైన ఆధిక్యంలో ఉంది. విండీస్ నెట్ రన్‌రేట్ +1.791 ఉండగా, భారత్ రన్‌రేట్ -0.100గా ఉంది. కాబట్టి, మ్యాచ్ రద్దయితే మెరుగైన రన్‌రేట్ కారణంగా వెస్టిండీస్ ముందంజ వేసి సెమీస్‌కు చేరుకుంటుంది, ఆతిథ్య జట్టు భారత్ టోర్నీ నుంచి నిష్క్రమించాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో, టీమిండియా ఈ మ్యాచ్‌లో కచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే, అభిమానులకు ఊరటనిచ్చే విషయం ఏమిటంటే, ఆదివారం కోల్‌కతాలో వర్షం పడే సూచనలు లేవని వాతావరణ శాఖ నివేదికలు చెబుతున్నాయి. పగటిపూట ఉష్ణోగ్రత 34 డిగ్రీల సెల్సియస్ వరకు చేరినా, మ్యాచ్ ప్రారంభమయ్యే సమయానికి 25-26 డిగ్రీలకు పడిపోయి వాతావరణం ఆహ్లాదకరంగా మారుతుందని అంచనా. గురువారం చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జింబాబ్వేతో జరిగిన తమ రెండో సూపర్ 8 మ్యాచ్‌లో భారత్ 72 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి మ్యాచ్‌లో ఓడిన భారత్, ప్రస్తుతం రెండు పాయింట్లతో ఉంది. మరోవైపు, వెస్టిండీస్ తన చివరి మ్యాచ్‌లో టీ20 ప్రపంచకప్ 2024 రన్నరప్ అయిన దక్షిణాఫ్రికా చేతిలో 9 వికెట్ల తేడాతో భారీ ఓటమిని చవిచూసింది. అంతకుముందు జింబాబ్వేపై గెలిచిన కరీబియన్ జట్టు ఖాతాలో కూడా రెండు పాయింట్లే ఉన్నాయి. దీంతో ఈ డూ-ఆర్-డై పోరులో గెలుపు ఎవరిని వరిస్తుందోనని క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.


## ఈసారి కాస్త ఆలస్యంగా ఐపీఎల్

**రెండు రోజులు ఆలస్యంగా ఐపీఎల్ ప్రారంభమయ్యే అవకాశం**

**మార్చి 28న ప్రారంభమై మే 31న ముగియనున్న ఐపీఎల్**

**మూడు రాష్ట్రాల ఎన్నికల తేదీ కోసం వేచి చూస్తున్న యాజమాన్యం**

ఈ సంవత్సరం ఐపీఎల్ రెండు రోజులు ఆలస్యంగా ప్రారంభమయ్యే అవకాశం ఉంది. మార్చి 26 నుంచి ఐపీఎల్-2026 ప్రారంభమవుతుందని తొలుత ప్రకటించినప్పటికీ వివిధ కారణాల వల్ల రెండు రోజుల తర్వాత ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. మార్చి 28న ప్రారంభమై మే 31న జరగనున్న ఫైనల్ మ్యాచ్‌తో ముగియనుంది. వచ్చే వారంలో దీనికి సంబంధించి బీసీసీఐ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఐపీఎల్ 19వ సీజన్ ప్రారంభం కావడానికి ముందు ఫ్రాంచైజీలకు, ఆటగాళ్ళకు కొంత సమయం ఇవ్వాలని ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. పూర్తిస్థాయి షెడ్యూల్, వేదికలకు సంబంధించి వచ్చే వారం వెల్లడించవచ్చని తెలుస్తోంది. అసోం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు ఎన్నికలకు సంబంధించి తేదీలపై స్పష్టత రానందున బీసీసీఐ వేచి చూస్తోందని తెలుస్తోంది. ఎందుకంటే కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు పశ్చిమ బెంగాల్, తమిళనాడు నుంచి ఉన్నాయి. అలాగే రాజస్థాన్ రాయల్స్‌కు గౌహతి రెండో హోంగ్రౌండ్. ఈ నేపథ్యంలో ఎన్నికల తేదీలకు అనుగుణంగా మ్యాచ్ తేదీలను ఖరారు చేయడానికి వేచి చూస్తున్నట్లు తెలుస్తోంది. అవసరమైతే షెడ్యూల్ రెండు దశల్లో విడుదల చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.




## అభిషేక్‌పై అమీర్ విమర్శలు... అశ్విన్ కౌంటర్

**అభిషేక్ శర్మను స్లాగర్ అని విమర్శించిన పాక్ మాజీ పేసర్ అమీర్**

**అమీర్ వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టిన రవిచంద్రన్ అశ్విన్**

**యువరాజ్ సింగ్ కంటే అభిషేక్ బ్యాట్ స్వింగ్ బాగుంటుందన్న అశ్విన్**

**జింబాబ్వేపై హాఫ్ సెంచరీతో విమర్శకులకు బదులిచ్చిన యువ ఓపెనర్**

**అభిషేక్ ఇన్నింగ్స్‌పై ప్రశంసలు కురిపించిన సునీల్ గవాస్కర్**



టీమిండియా యువ సంచలనం అభిషేక్ శర్మ బ్యాటింగ్ శైలిపై పాకిస్థాన్ మాజీ పేసర్ మహ్మద్ అమీర్ చేసిన 'స్లాగర్' విమర్శలను భారత సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ గట్టిగా తిప్పికొట్టాడు. వరుస వైఫల్యాల తర్వాత జింబాబ్వేపై అద్భుత హాఫ్ సెంచరీతో ఫామ్‌లోకి వచ్చిన అభిషేక్‌కు మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ కూడా మద్దతుగా నిలిచాడు. టీ20 ప్రపంచకప్‌లో వరుసగా మూడు మ్యాచ్‌లలో డకౌట్ కావడంతో అభిషేక్ శర్మపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మహ్మద్ అమీర్ స్పందిస్తూ, అభిషేక్ కేవలం ఒక స్లాగర్ అని, అతని వద్ద డిఫెన్సివ్ టెక్నిక్ లేదని వ్యాఖ్యానించాడు. ఈ విమర్శలపై తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన అశ్విన్, అమీర్ కు దీటుగా బదులిచ్చారుడు. "అభిషేక్ శర్మను స్లాగర్ అంటూ అమీర్ చేసిన వ్యాఖ్యల వీడియో ఒకటి చక్కర్లు కొడుతోంది. నేను ఒక విషయం స్పష్టం చేయాలనుకుంటున్నాను. అతని ఆట గురించి ఎవరైనా ఏమైనా చెప్పొచ్చు, కానీ అతను స్లాగర్ మాత్రం కాదు. ప్రస్తుతం క్రికెట్‌లో అత్యంత ఆకర్షణీయమైన బ్యాట్ స్వింగ్ ఉన్న ఆటగాళ్లలో అతను ఒకడు. మనందరికీ తెలుసు యువరాజ్ సింగ్ అతని మెంటార్ అని. బహుశా యువరాజ్ కంటే కూడా అభిషేక్‌కు మెరుగైన బ్యాట్ స్వింగ్ ఉంది" అని అశ్విన్ అన్నాడు. ప్రతి బంతిని బలంగా బాదాలనే ఉద్దేశంతో ఆడటం వల్లే కొందరు అతన్ని స్లాగర్‌గా పొరబడుతున్నారని వివరించాడు. మరోవైపు జింబాబ్వేతో జరిగిన సూపర్ 8 మ్యాచ్‌లో అభిషేక్ కేవలం 30 బంతుల్లో 55 పరుగులు చేసి ఫామ్‌లోకి వచ్చాడు. ఈ ఇన్నింగ్స్‌పై సునీల్ గవాస్కర్ ప్రశంసలు కురిపించాడు. "ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో అభిషేక్ తనపై వస్తున్న సందేహాలను పటాపంచలు చేశాడు. అతను చాలా పద్ధతిగా తన ఇన్నింగ్స్ ప్రారంభించాడు. ఈ మ్యాచ్‌లో అతను డిఫెన్సివ్ షాట్ ఆడటం చూసి నేను ఆశ్చర్యపోయాను. ఎందుకంటే సాధారణంగా అభిషేక్ అలా ఆడడు" అని గవాస్కర్ విశ్లేషించాడు. మొత్తంమీద వరుస వైఫల్యాల తర్వాత కీలకమైన మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో రాణించడం ద్వారా అభిషేక్ శర్మ తన విమర్శకులకు బ్యాట్‌తోనే గట్టి సమాధానం ఇచ్చాడు. దీనికి తోడు అశ్విన్, గవాస్కర్ వంటి దిగ్గజాలు మద్దతుగా నిలవడంతో ఈ వివాదం సద్దుమణిగింది.

## బుమ్రాను దాటేసిన అర్ష్‌దీప్ సింగ్

**టీ20 ప్రపంచకప్ లో 35 వికెట్లతో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఘనత**

**జింబాబ్వేపై 3 వికెట్లు పడగొట్టి భారత్ విజయంలో అర్ష్‌దీప్ కీలకపాత్ర**




టీమిండియా యువ ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ అరుదైన రికార్డు సృష్టించాడు. టీ20 ప్రపంచకప్ చరిత్రలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా జస్‌ప్రీత్ బుమ్రా పేరిట ఉన్న రికార్డును అతను బద్దలుకొట్టాడు. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జింబాబ్వేతో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో మూడు కీలక వికెట్లు తీసి భారత విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో సికందర్ రజా, ర్యాన్ బర్ల్, టోనీ మున్యోంగాలను ఔట్ చేసిన అర్ష్‌దీప్.. టీ20 ప్రపంచకప్‌లలో తన మొత్తం వికెట్ల సంఖ్యను 35కి పెంచుకున్నాడు. దీంతో ఇప్పటివరకు 33 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్న బుమ్రాను అధిగమించి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో రవిచంద్రన్ అశ్విన్ (32) మూడో స్థానంలో ఉంటే.. హార్దిక్ పాండ్యా(29), రవీంద్ర జడేజా (22) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ప్రస్తుతం జరుగుతున్న టోర్నీలో కూడా అర్ష్‌దీప్ 5 మ్యాచ్‌లలో 8 వికెట్లు పడగొట్టి, వరుణ్ చక్రవర్తి (11) తర్వాత రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. వెస్టిండీస్ బ్యాటర్లను నాన్న తిట్టారు.. ఆసక్తికర విషయం చెప్పిన అర్ష్‌దీప్ మ్యాచ్ అనంతరం అర్ష్‌దీప్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. భారత్ సెమీస్ అవకాశాలు ఆధారపడి ఉన్న వెస్టిండీస్-దక్షిణాఫ్రికా మ్యాచ్‌ను తన కుటుంబంతో కలిసి చూశానని చెప్పాడు. "వెస్టిండీస్ బ్యాటర్లు సిక్స్ కొట్టినప్పుడల్లా మా నాన్న 'ఏం ఆడుతున్నారు?' అంటూ కోపంతో తిట్టడం మొదలుపెట్టారు. నేను ఆయన్ని శాంతపరిచి, ఆటను ఆస్వాదించమని, దక్షిణాఫ్రికా గెలవాలని ప్రార్థించమని చెప్పాను" అని అర్ష్‌దీప్ వివరించాడు. ఆ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 9 వికెట్ల తేడాతో గెలవడంతో భారత్ సెమీస్ ఆశలు సజీవంగా నిలిచాయి. దీంతో కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌తో జరగబోయే తదుపరి మ్యాచ్ భారత్‌కు కీలకంగా మారింది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. ఇప్పటికే దక్షిణాఫ్రికా జట్టు సెమీ ఫైనల్‌లో తమ స్థానాన్ని ఖాయం చేసుకుంది.

## రింకూ సింగ్ ఇంట్లో తీవ్ర విషాదం

**క్యాన్సర్‌తో బాధపడుతున్న రింకూ తండ్రి ఖంచంద్ర సింగ్ మృతి**

**గ్రేటర్ నోయిడా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత**

**ఇటీవల తండ్రిని చూసేందుకు జట్టును వీడి వెళ్లిన రింకు సింగ్**

టీమిండియా యువ క్రికెటర్ రింకు సింగ్ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తండ్రి ఖంచంద్ర సింగ్ అనారోగ్యంతో కన్నుమూశారు. గత కొంతకాలంగా స్టేజ్-4 లివర్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన, గ్రేటర్ నోయిడాలోని యథార్థ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఖంచంద్ర సింగ్ ఆరోగ్యం మరింత క్షీణించింది. దీంతో వైద్యులు ఆయనను వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. అయినప్పటికీ పరిస్థితి విషమించడంతో ఆయన తుదిశ్వాస విడిచారు. ప్రస్తుతం టీ20 ప్రపంచకప్ కోసం భారత జట్టులో ఉన్న రింకు సింగ్, ఇటీవల తండ్రి ఆరోగ్యం బాగోలేకపోవడంతో జట్టును వీడి వెళ్లాడు. జింబాబ్వేతో మ్యాచ్‌కు ముందు తండ్రిని పరామర్శించి, మ్యాచ్ జరిగే రోజు ఉదయం తిరిగి జట్టుతో కలిశాడు.

అయితే, ఆ మ్యాచ్ తుది జట్టులో రింకుకు చోటు దక్కలేదు. ఆయన స్థానంలో సంజూ శాంసన్‌కు అవకాశం కల్పించారు. తండ్రి మరణవార్త తెలియడంతో రింకు సింగ్ తీవ్ర దుఃఖంలో మునిగిపోయాడు.




EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com